సంపుటి 36 సంచిక 115 మార్చి 2019

**పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి**



నాగేంద్రహారాయ త్రిలోచనాయ భస్మాంగరాగాయ మహేశ్వరాయ ।

నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ తస్మై న కారాయ నమః శ్శివాయ ॥

## విషయ సూచిక

సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి........ 2

సెక్రెటరీ రిపోర్ట్ – రమేష్ మన్నె........ 3

## శీర్షికలు

శివారాధన – మధు మద్దాలి........ 5

సాయితో సాయి బా.ని.స. – త్యాగరాజు ఆత్రేయపురపు ........ 10

శివా, ఎక్కడున్నావు? – శ్రీ పెయ్యేటి రంగారావు........ 13

ముసుగు – విజయ గొల్లపూడి........27

సంగీతనాదామృతం - పద్మ మల్లెల........ 37

అమెరి"కట్టుకథలు" - చిట్టెన్ రాజు వంగూరి ........ 39

నానాటి బ్రతుకు నాటకము - శ్రీదేవి పెయ్యేటి........ 43

ఏకశిలా నంది విగ్రహాలు ........52

ఆచార్య రాయప్రోలువారితో నా పరిచయం - డా. వంశీరామరాజు........ 55

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

# సంపాదకీయం

తెలుగు వాహిని మార్చి నెలలోకి అడుగు పెడుతూ, తెలుగు భాషపై మక్కువ ఉన్నవారందరికీ ఆనందాన్ని, ఆహ్లాదాన్ని పంచటానికి వచ్చేసింది. నేను వాహిని మాసపత్రిక బాధ్యతలు చేపట్టి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్నాను. తెలుగు వాహిని పత్రికను ఆదరిస్తున్న మిత్రులకు వందనాలు. ఈ నెలలో మన హిందువుల ముఖ్య పండుగ శివరాత్రి మార్చి 4 వ తేది సందర్భంగా శ్రీ మధు మద్దాలి గారు శివరాధన గురించి తెలియ చేసారు. ఇంకా శ్రీ పెయ్యేటి రంగారావుగారి "శివా ఎక్కడున్నావు?" అపురూపమైన కధానిక. ప్రచురితమైనపుడు ఎన్నో ప్రశంసలు అందుకుంది. చక్కని భాష, పద సౌందర్యంతో కధ లో ఈశ్వరుని ధ్యానిస్తూ, తాదాత్మ్యము చెందుతూ శివయ్య పాత్రద్వారా చక్కని గీతాలు కూడా ఈ కథలో అందించారు. సాహిత్యరంగంలో విశేష కృషి గావిస్తున్న డా. వంశీరామరాజుగారు ప్రత్యేకంగా వాహిని పాఠకులకోసము శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారి జయంతి సందర్భంగా వారి అనుభవాలు, జ్ఞాపకాలను పంచుకుంటున్నారు.

తరతమ బేధాలు, ఏ విధమైన వివక్ష చూపకుండా అందరికీ సమానంగా కాలం అనే మాట లో ఇరవై నాలుగు గంటలు అమర్చి మనకి ఇచ్చారు. ఈ ఉన్న సమయంలో బాధ్యతలు నిర్వర్తిస్తూ, బంధాలు, అనుబంధాలు, వినోదం, విజ్ఞానం పెంపొందించుకుంటూ అవధులులేని ఆనందాన్ని ప్రతిఒక్కరు అందుకోవాలని ఆశిస్తూ....

మీ శ్రేయోభిలాషి,

విజయ గొల్లపూడి 0438293687

vahini@sydneytelugu.org

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: సతీష్ వరదరాజు
0408 469 758


వైస్ ప్రెసిడెంట్: శ్రీ మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: రమేష్ మన్నె
0401 507 409


ట్రేసరర్:మూర్తి ఓలేటి
0402 137 475


కమిటీ మెంబర్: నరసింహరావు పెద్దాడ
0456 226 000


కమిటీ మెంబర్: మోహన్ కుమార్ పరస్పు 0419 219 526


కమిటీ మెంబర్: హరిబాబు కొల్లూరి
0425 291 032

## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నెలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్


శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,

Welcome to the March edition of the Secretary's Report.

This year, March is the month for a big festival in our Telugu community, Maha Sivarathtri. With great devotion and attention, all of our community will celebrate this festival and all are eagerly waiting for our Sydney Telugu Association's 26th year Ugadi celebrations along with another main event in April Sri Rama Navami.

The executive committee is working very hard for this year's Ugadi event and we are happy to share with you all that we are getting ready for our Ugadi event. Our overseas chief guests and artists VISAs are in process and are making their preparations to arrive for our event. Our overseas and local artists are practicing very hard to showcase and to mesmerise all of us.

Event starts at 3pm sharp, and I request that you all to come and occupy your seats by 2:30pm. There is plenty of car parking available around Roselea Community centre. Alongside entertainment, entry snacks and dinner will be served.

This time there will be variety of stalls around, please visit them and offer your support by using their services.

I would like to thank all of our sponsors for their generous support as it would be impossible to organise such an event without them.

**2019 UGADI TICKETS**

I request that all of you purchase tickets in advance. Tickets are available from any EC member or alternatively you can purchase tickets online through our web site: www.sydneytelugu.org

**Upcoming Events**

**Ugadi 26th Year Celebrations:** Date: 14/04/2018, Time: 3:00-9:00pm,

Venue: Rose lea Community Centre 645-671, Pennant hills Rd Beecroft 2119

Best Regards,

Ramesh Manne

Secretary, Sydney Telugu Association

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

❖❖❖❖❖

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖


# శివారాధన

||సదాశివ సమారంభాం వ్యాస శంకర మాధ్యమం, అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం ||

||గురవే సర్వ లోకనం భిషజే భవరోగినాం, నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః||

||శ్రీ గురుభ్యోన్నమః||

- **శ్రీ మధు మద్దాలి, సిడ్ని**



**వందే శంభు ఉమా పతిం సురగురుం వందే జగత్కారణం**

**వందే పన్నగ భూషణం మృగధరం వందే పశూనాం పతిం**

**వందే సూర్య శశాంక వహ్ని నయనం వందే ముకుంద ప్రియం**

**వందే భక్త జనాశ్రయం చ వరదం వందే శివం శంకరం**

**సర్వే సర్వత్ర అయిన నిత్య కళ్యాణ ప్రదుడు శుభప్రదుడు, తన వామాంకమున పర్వతరాజ పుత్రిక అయిన పార్వతిని , తన జటాజూటమున గంగని గలిగి, మెడలొ నాగేంద్రుడిని ధరించి, త్రినేత్రుడు, ముకుంద ప్రియుడు, జన రక్షకుడు అయిన పరమేశ్వరుడికి మొక్కుచున్నాను. ఈశ్వరుడు కంటే గొప్పది, తక్కువది, చిన్నది, పెద్దది జగత్తులొ వేరొకటి లేదు. సత్య జ్ఞాన ఆనంద స్వరూపుడు వికార రహితుడు అగు పరమశివుడు తన పంచకృత్య శక్తులైన సృష్టి స్థితి లయ తిరోధాన అనుగ్రహములు తన పంచముఖములగు సద్యోజాత వామదేవ అఘోర తత్పురుష ఈశానములుగ అనుగ్రహిస్తున్నాడు. లలితా**

సహస్రనామములలో అమ్మవారికి 'పంచకృత్య పరాయణ ' అను నామము కలదు. అంటే ఇక్కడ పరమార్థం ఈశ్వరుడికి ఈశ్వరీకి అభేదం, వారిరువురు ఒక్కరే.

సద్యోజాత ముఖము నుండి గాయత్రీ మొదలగు పూర్వామ్నాయ మంత్రములు, వామదేవ ముఖము నుండి దక్షిణామూర్తి మొదలగు దక్షిణామ్నాయ మంత్రములు, అఘోర ముఖము నుండి వైష్ణవ ఆగమ పశ్చిమామ్నాయ మంత్రములు, తత్పురుష ముఖము నుండి శాక్తేయ మహా విద్యాది ఉత్తరామ్నాయ మంత్రములు, ఈశాన ముఖము నుండి ఊర్ధ్వామ్నాయ మంత్రములు వెలువడినవి. ఈ విధముగా సప్త కోటి మంత్రములు ఈశ్వరుడి పంచముఖముల నుండి వెలువడిన కావున నిత్యము భక్తిశ్రద్ధలతో పంచముఖ ధ్యానం చేసిన ఎడల ఆ సప్తకోటి మహామంత్రముల పురశ్చరణ చేయుటవలన కలుగు ఫలములను పొందురని పేర్కొనబడినది.

లింగ్యతే జ్ఞాయతే అనేనేతి లింగం - దీనిచేత నెఱింగబడును, అంటే దేని చేతనైతే సత్యమైనది, సర్వే సర్వత్ర అయినది (పార్వతీ పరమేశ్వరలను) తెలుసు కనబడుతుందో అదే లింగం అని అర్థం, కలియుగంలో పార్థివ లింగ పూజ అత్యంత శ్రేష్టమైనదని శివపురాణం చెబుతున్నది. ఎక్కడ సమస్త దేవతలు నివసించునో, దేని స్పర్శ మాత్రము చేత, శోక మోహా దారిద్ర అపమృత్యు అలక్ష్మీ హృద్రోగము నశించి, జ్ఞానము ఐశ్వర్యము ఆరోగ్యము ఆయ్యుష వృద్ధి చెందునో, అటువంటి బిల్వము తో శివలింగ పూజ, పరమోత్కృష్ట ము. కలియుగంలో అత్యంత శ్రేష్టమైనది, సమస్త కోరికలను తీర్చునది పార్థివలింగ పూజ. స్త్రీలు పురుషులు ఇద్దరూ మట్టి మొదలగు వాటి చేత చేయబడిన దేవతామూర్తులను పూజించుట అభీష్ట దాయకమని శివపురాణం చెబుతున్నది. మృత్తికను గంధపు పొడి తో శుద్ధి చేసి ప్రతిమను చేయవలెను. పుష్పముతో ప్రోక్షణ చేసి శోడశోపచార పూజ చేసి అభిషేకము చేసి బియ్యము చేత నైవేద్యము తయారు చేయవలెను. దేవతలకు అభిషేకము చేయుటవలన ఆత్మశుద్ధి, గంధము వలన పుణ్యము, నైవేద్య సమర్పణ వలన ఆయువృద్ధి ,ధూపం వలన ధన ప్రాప్తి , దీపము వలన జ్ఞానోదయము, తాంబూల సమర్పణ వలన భోగ లబ్ది కలుగును. నిత్య పూజలు మానవులకు సంతానమును, కోరిన వస్తువులను ప్రసాదించును.

మాఘమాసమున కృష్ణ చతుర్ధశినాడు (శివరాత్రి నాడు )చేయబడిన శివ పూజ, సకలాభీష్ట ఫలములను ప్రసాదించును. శివలింగము చర లింగమైనచో, అది చిన్నదై ఉండవలెను. అచల ప్రతిష్ట చేయదలిచిన శివలింగము స్థూలమై, మండలాకారముగా 4 కోణములు , మూడు కోణములు లేక మంచపుకోడు వలె పైన లావుగా మధ్య భాగం సన్నగా ఉండవలెను, అటువంటి లింగము గొప్ప ఫలితమునిచ్చును. శివలింగ నిర్మాణము ఎటువంటి ద్రవ్యముతో చేయబడినదో దాని చేతనే పీఠమును కూడా తయారు చేయవలెను. శివలింగమును ప్రతిష్ఠించు స్థలమునకు అడుగు భాగమున, వైదిక మంత్రములను ఉచ్చరించుచు నవరత్నములను, మహత్త్వపూర్ణమైన ద్రవ్యములను ఉంచవలెను, అగ్ని యందు అనేక ఆహూతుల ద్వారా హవిస్సు సమర్పించవలెను. ఈ విధముగా మహా లింగమును ప్రతిష్ఠించి వివిధ ఉపచారముల ద్వారా పూజించవలెను. చర లింగమునకు షోడశోపచారములతో పూజించవలెను, ఆ పూజకు కావలసిన ద్రవ్య సామాగ్రిని సమకూర్చుట వలన కూడా ఫలమును పొందవచ్చును.

పార్థివ లింగ పూజ సంఖ్యలను అనుసరించి కోర్కెలు తీరునుని శివ పురాణం తెలియచేస్తోంది. విద్యార్థులు, సహస్ర పార్థివ లింగములను చేసి అర్చించిన విద్యా పరీక్షలలో ఉత్తీర్ణులగుదురు, ధనేచ్ఛ కలిగినవారు, వస్త్ర అభిలాషులు పుత్ర అభిలాషులు అయిదేసి వందలు చొప్పున, పార్థివ లింగ పూజలు చేయ వలెను. మోక్షార్థులు కోటి లింగములను, భూకాములు సహస్ర లింగములను, విజయము కోరువారు త్రి సహస్రములు, దారిద్ర నివారణకై పంచ సహస్రములు, సర్వ కామ సమృద్ధికి, లక్ష్మీ ప్రాప్తి కి, రాజభయ నివారణకు దశ సహస్ర లింగములను, గ్రహ బాధ నివారణకై సప్త సహస్రములు, యధావిధిగా అర్చించవలెను.

కోటి లింగార్చన చేత సాక్షాత్తు శివుడే అగును. నిత్యము ఒక్క లింగము అర్చించిన తో పాపహరమగును, రెండు లింగములు అర్చించినచొ ధన సమృద్ధి అగును, మూడు లింగములు అర్చించిన సర్వ కామములు తీరును. సదా అర్చించు వారికి పార్థివ లింగ పూజ కోటి ఫలమునిచ్చును. వారి వారి నియమాలను అనుసరించి అందరును లింగార్చన చేయవచ్చును, కానీ బ్రాహ్మణులు వేదమంత్రముల చేతను ఇతరులు భగవన్నామము చేతను పూజించవలెను.

చర లింగములలో రసలింగం శ్రేష్టము దీనిని వేదాధ్యయనము చేయువారికి సర్వాభీష్టములు ను నొసంగును, రాజ్యభారము ఉన్న వారికి బాణలింగము, వర్తకులకు స్వర్ణ లింగము, మిగిలిన వారికి శిలా లింగము సర్వ శుభములను నొసంగును. సువాసిని స్త్రీలు విశేషముగా పార్థివ లింగమును అర్చించవలెను. పార్థివ లింగ పూజ భోగమును, మోక్షమును రెండింటినీ ప్రసాదించును.

బోధాయన మహాముని వ్యవస్థీకరించిన మహన్యాసమంతా వైదిక మంత్రములతో నిండి ఆ పరమేశ్వరుని ఉపాసించు ప్రక్రియలలో మొదటిదిగా తీసుకొనబడినది. ఈ ప్రక్రియలో ఉపాసకుడు వివిధ న్యాసములతో తనని తాను రుద్ర తత్వముతో అభిన్నంగా భావన చేయును, ఈ అభేద భావనతోనే రుద్రుడు సాధకుని జీవ చైతన్యంతొ అభేధముని పొంది సాధకుడిని అనుగ్రహించుట ఈ న్యాసము వలన కలుగు ఫలము. అందువలనే ఏ దేవతనైనా ఆరాధించువారు దేవతాస్వరూపమును తాత్వికముగా తెలుసుకుని న్యాసము తో ఆ దేవతా తత్వమును తనయందు నిలిపి ఆరాధించిన శీఘ్రముగా ఫలించును. రుద్రాధ్యాయమును వినియోగించి చేయు జపము, హోమము, అర్చన, అభిషేకమును అనుష్ఠించేవారు తమ యందు రుద్రభావమును భావించి తాము సంకల్పించిన కర్మానుష్టానమునకు కావలసిన యోగ్యతను సంపాదించుకొనుటకు అనుష్టించవలసినది మహాన్యాసము. ఇట్టి మహన్యాసమును జరుపుకొని సాధకుడు రుద్రుని, ధ్యాన ఆవాహనాది పూజించు క్రమమున స్నానమే, రుద్రాభిషేకము , దానినే మహాన్యాసపూర్వక రుద్రాభిషేకము అందురు. రుద్రాధ్యాయమునకే శతరుద్రీయము అని సాంప్రదాయమున వ్యవహారము. రుద్ర నమకము నందు మొదటి అనువాకంలో రుద్రుని ఘోర తనువును భావనలో నిలుపుకొని ఆ రుద్రుని అనుగ్రహము పొందుటకై రుద్రుడిని శాంతింప చేయుటకై స్తుతి చేయబడినది, 2 నుంచి 9 అనువాకాలలో రుద్రుని విశ్వరూపము వర్ణించబడి స్తుతించ బడినది, ఈ స్తుతులచే శాంతించిన రుద్రుని శాంత రూపమును ప్రశంసించుట 10, 11వ అనువాకములు.

శివపూజకు వాడవలసిన ద్రవ్యములు వాటి ఫలితములు:

దీర్ఘాయుష్షుకు లక్ష దూర్వములు, భోగ మోక్ష ములకు తులసి దళములు, రోగ నాశనమునకు గన్నేరు పువ్వులు, వాహన లబ్ధికి జాజి పువ్వులు, శుభ లక్షణ సంపన్న అయిన భార్యను పొందుటకు మల్లె పువ్వులు, సకల కార్య సిద్ధికి లక్ష బిల్వములు, సుఖ సంపదలకు పారిజాత పుష్పములు , భోగములకు పరిమళ తైలం తైలం, ఆనందమునకు చెఱకురసం, మోక్షమునకు గంగాజలం, సర్వ పాపములు క్షయం కొరకు లక్ష తిలలతో శివపూజ లేక అగ్నిలో ఆహుతినిచ్చి ,శివ సమీపమున 12 మంది బ్రాహ్మణులకు భోజనము సమర్పించవలెను.

ఈశ్వరార్చనలో విశేషమైన ప్రక్రియ మహా లింగార్చన మరియు సహస్ర లింగార్చన. విశేషమైన ఈ అర్చనలు ఋషిప్రోక్తం అయిన కల్పములు ద్వారా తెలియబడుచున్నవి. ఋషులు దర్శించిన కైలాసమును, ఆవరణ రూపంలో కైలాస ప్రస్థారాన్ని నిర్మించి, మహన్యాస, ఆవరణ అర్చన, అభిషేక , పంచ సూక్త ,షోడశోపచార పూజశాస్త్రోక్తంగా జరిపి, మహా నివేదన గావించి చతుర్వేదములు ఇతిహాసములు పఠించబడును. పైన చెప్పిన విధంగా ప్రతిరోజు ఏక లింగాన్ని పూజించ లేనివారు సంవత్సరానికి ఒక్క మారైనను మహా లింగార్చన చేయగలిగితే, అదే ఫలితాన్ని పొందవచ్చని ఆర్యోక్తి . సహస్రం అంటే అనంతం అని కూడా అర్థం, సర్వే సర్వత్ర వ్యాపించిన, అనంతమైన విశ్వమును తన పంచ శక్తులతో నడిపిస్తున్న ఈశ్వరీ ఈశ్వరుల

నిలయమైన కైలాసమును, మృత్తికతో లేక ఈశ్వర సంబంధిత పదార్ధములతో నిర్మించి వైదిక మంత్రములతో విశేషంగా అర్పించడమే సహస్ర లింగార్చన . ఎట్లగైతే నిత్యం ఏక లింగానికి చేసే అభిషేక ఫలితం సంవత్సరానికి ఒక మహా లింగార్చన చేసిన ఫలితం తో సమానమో, అట్లాగే నిత్యం త్రికాలముల యందు చేసిన శివ పూజా ఫలితం సంవత్సరానికి ఒక్కమారు చేసే సహస్ర లింగార్చన ఫలితం తో సమానం అని ఆర్యోక్తి . ఈ అర్చనలో మరియొక విశేషమేమంటే కైలాసములో ఉండేడి సమస్తమైన దేవతలను ఆవాహన చేసి వారినందరినీ సమిష్టిగా పూజించగలగటం మన పూర్వజన్మ సుకృతం సమస్త కోరికలు తీర్చే కల్ప వృక్షం

ఈశ్వరార్చనలో ఇంకొక విశేషమైన ప్రక్రియ పాశుపతం. పిశాచము మొదలు రుద్రుడి వరకు, అందరూ పశువులు, వారికి అధిపతి శివుడు గాన ఆయన పశుపతి, పశుపతి అస్త్రం పాశుపతాస్త్రం. లలితాదేవి పాశుపతాస్త్రమును ప్రయోగించి అసుర సేనను దహించెను (లలితా సహస్రనామం 32 వ శ్లోకం) రుద్ర నమకం తో వివిధ మంత్రాలు ఒక పద్ధతిలో సంపుటీకరించి చెసే ప్రయోగమే పాశుపతం. మహా లింగార్చన , సహస్ర లింగార్చన , పాశుపత ప్రయోగాలు గురుముఖతా నేర్చుకున్న వారు మాత్రమే చేయవలెను. గమనిక: ఈ వైదిక కర్మ ల మీద ఆసక్తి ఉండి చేసుకో దలచుకున్న వారు మీ ఇంటి పురోహితుల ద్వారా చేయించుకోగలరు

రుద్రో వా ఏష యదగ్నిః - అగ్ని అనునది ఏది కలదో ఆ అగ్నియే రుద్రుడు. అగ్ని యందు సాధకుడు ఆయా దేవతలను ఉద్దేశించి సమర్పించిన హవిస్సులను అమృతములుగా మార్చి ఆయా దేవతలకు అందించును. తన సంపర్కము లోకి వచ్చిన ద్రవ్యములను లయము చేసి తత్ఫలితముగా భస్మమును శేషము గా మిగుల్చును. రుద్రుడు లయకారకుడు ప్రాణుల అంత్యకాలమున స్థూల శరీరము లోని భౌతికఅంశములను పంచభూతములలో లయము చేసి జీవుడిని కర్మ ఫలమును అనుభవించుటకు పంపును. రుద్రుని శక్తులు అగ్ని శక్తుల కంటే విలక్షణమైనవి విశిష్టమైనవి దహన సంస్కారం జరుపు స్థానము స్మశానము అక్కడ లయము చేయుడు రుద్రుడు స్మశాన వాసి

వారి వారి శక్త్యానుసారము పార్వతీ పరమేశ్వరులను నిత్యము అర్చించాలని వారి కృపకు పాత్రులు అవ్వాలని ఆశిస్తూ, వందే శివం శంకరం

ఈ సంచికకు, తెలుగునాట లభ్యమయ్యే శివ తత్వానికి సంబంధించిన గ్రంథములు పరిశీలింపబడినవి, ఆ రచయితల అందరికీ నా పాదాభివందనములు

||శ్రీ శ్రియాంబ సమేత శ్రియానంద నాథ పర్యంతాం వందే గురు పరంపరాం||

జయ జయ శంకర హర హర శంకర

జయ జయ శంకర హర హర శంకర




❖❖❖❖❖

# సాయితో సాయిబానిస అనుభవాలు – 11

**- అనువాదం శ్రీ త్యాగరాజు ఆత్రేయపురపు, హైద్రాబాద్**



శ్రీ సాయి తన భక్తుల కలలలో కనపడి కొన్ని విషయాలను చెప్పి, భవిష్యత్తు గురించి తగు జాగ్రత్తలను చెప్పేవారని మరియు వారితో తన అనుబంధాలను తెలియచేసేవారని శ్రీ సాయి సచ్చరిత్రలో అనేక చోట్ల ఉదహరింపబడింది. భవిష్యత్తులో జరగబోయే సంఘటనలు హెచ్చరికలు ఇంతకు ముందు నా అనుభవాలలో మీకునేను తెలియచేసి ఉన్నాను. ఈ రోజున బాబా నాతో పంచుకున్న ప్రేమానుభూతులను నేను మీకు తెలియచేస్తాను.

అది 1991 వ.సంవత్సరము శ్రీరామనవమి పర్వదినము తెల్లవారుజామున నా కలలో శ్రీ సాయి ఒక సాధువు రూపములో దర్శనమిచ్చి, తాను రామ లక్ష్మణుల రూపములో మాయింటికి వచ్చి తీర్ధ ప్రసాదములు తీసుకుని వెడతానని సూచించడం జరిగింది.

నేను ఉదయము నిద్రనుండి లేచిన తరువాత ఈ విషయాన్ని నా భార్యకు తెలియచేసాను. అప్పట్లో నా భార్య సాయి భక్తురాలు కాదు. అందుచేత నేను చెప్పిన మాటలకు నా భార్య ఒక చిరునవ్వు నవ్వి నేను చెప్పినదంతా తేలికగా తీసుకుని నా మాటలను నిర్లక్ష్యముగా తీసుకుంది. శ్రీ రామనవమి పండగ సందర్భముగా నా ఇంట బాబాకు నాలుగు హారతులు ఇచ్చాను. నా భార్య వచ్చిన వారందరికీ తీర్ధ ప్రసాదములు పంచిపెట్టింది. నేను, నాభార్య, నిద్రకు ఉపక్రమించేముందు నా భార్య నన్ను ఒక ఇబ్బంది కలిగించే ప్రశ్న వేసింది. "ఈ రోజున బాబా రామలక్ష్మణుల రూపములో మన యింటికి వస్తారని చెప్పారు కదా మరి వచ్చి తీర్ధ ప్రసాదములు స్వీకరించారా" అని ప్రశ్నించింది. ఈ ప్రశ్న నాలో అనేక ఆలోచనలను రేకెత్తించింది. నేను ఆరోజు నా యింటికి వచ్చిన అతిధులందరి గురించీ ఆలోచించాను. సాయంత్రపు హారతి సమయములో నా మిత్రుడు రఘురామన్ తన ఇద్దరు కుమార్తెలతో వచ్చి తీర్ధ ప్రసాదములు స్వీకరించిన ఘట్టము పదే పదే నా మనసులో మెదల సాగింది. రాత్రి కలలో శ్రీ సాయి సన్యాసి రూపములో తిరిగి దర్శనమిచ్చి నా స్నేహితుని ఇద్దరు పిల్లలని చూపించారు. ఉదయము నిద్రనించి లేచిన తరువాత నా సందేహాన్ని, నా భార్య సందేహాన్ని నివృత్తి చేసుకుందుకు ఆఫీసులో నా మిత్రుడు రఘురామన్ ని కలిసి అతని ఇద్దరు కుమార్తెల గురించి అడగాను. అతను చెప్పిన సమాధానము నాకు సంతోషము

కలిగించింది. అతని కుమార్తెలిద్దరూ కవల పిల్లలు. దక్షిణ భారత దేశంలో కవల పిల్లలకు సాధారణముగా రామ లక్ష్మణుల పేర్లే పెట్టుకుంటారు. ఈ విషయాలన్ని సాయంత్రము నా భార్యకు తెలియచేసి కలలో తన భక్తులకు చెప్పిన మాటలను సాయి నిలబెట్టుకుంటారని గట్టిగా నమ్ముతూ సాయి పాదాలకు నమస్కరించాను.

ఇప్పుడు నా రెండవ అనుభవాన్ని చెపుతాను. అది నేను మా అమ్మాయి వివాహ పనులు చేసుకునే సమయము. నేను మా అమ్మాయి కాబోయే అత్తవారింటికి 1992 మార్చ్ ఏడవ తారీకున వెళ్ళి కట్న కానుక విషయాలన్ని స్థిరము చేసుకుని, తిరిగి ఎనిమిదవ తారీకు తెల్లవారుజామున ఈష్టు కోష్టు రైలుకు హైదరాబాదుకు బయలుదేరాలని నిశ్చయించుకున్నాను. మార్చ్ ఏడవ తారీకు రాత్రి అనగా ఎనిమిదవ తారీకు తెల్లవారుజామున శ్రీ సాయి ఒక మధ్య వయస్కుడైన వ్యక్తి రూపములో సూటు, బూటు, హాటు, నల్ల కళ్ళద్దాలు పెట్టుకుని నా వద్దకు వచ్చి మీ వియ్యాల వారికి పెండ్లి లాంఛనాల నిమిత్తము ధనము ఇచ్చినావే మరి నాకు అయిదు రూపాయలు దక్షిణ ఇవ్వగలవా అని అడిగారు. నేను నిద్రనుండి లేచి విశాఖపట్నము రైల్వే స్టేషనుకు బయలుదేరాను. ఉదయము అయిదు గంటలకు రావలసిన రైలు ఒక గంట ఆలశ్యముగా వచ్చునని రైల్వే అధికారులు తెలియచేసారు. నేను రైలు రాక కోసం ఒకటొ నంబరు ప్లాట్ ఫారము బెంచీ మీద కూర్చున్నాను. అది సూర్యోదయ సమయము. ప్లాట్ ఫారము చివరినుండి సూటు, బూటు, హాటు, నల్ల కళ్ళద్దాలు ధరించిన వ్యక్తి నా పక్క బెంచీ మీద కూర్చున్నాడు. ఆ వ్యక్తిని చూడగానే కొద్ది గంటల క్రితము కలలో సాయి దర్శనమిచ్చి అన్న మాటలు గుర్తుకు వచ్చాయి. నా పక్క బెంచీ మీద కూర్చున్న వ్యక్తి శ్రీ సాయి అని గట్టిగా నమ్మాను. నేను ఆయనకి అయిదు రూపాయలు దక్షిణ ఇచ్చినా ఆయన తిరస్కరించితే నేను తట్టుకోలేను. కాని నేను ఆయనకి ఏవిధంగా ఇవ్వగలను అని ఆలోచనలో నా జేబులోంచి అయిదు రూపాయల నోటు తీసుకుని ఆ వ్యక్తి కూర్చున్న బెంచీ వద్దకు వెళ్ళి ఆవ్యక్తి పాదాల వద్ద అయిదు రూపాయల నోటు జారవిడిచాను. ఏమీ తెలియనట్లుగా ఆ వ్యక్తి వద్దకు వెళ్ళి, మీ జేబులోంచి అయిదు రూపాయల నోటు కింద పడవేసుకున్నట్లున్నారే అని చెప్పి ఆ నోటు తీసి అతని చేతికిచ్చాను. ఇదంతా ఒక్క క్షణంలో జరిగిపోయింది. ఆ వ్యక్తి నేనిచ్చిన నోటును స్వీకరించి నా వైపు చిన్న చిరునవ్వు విసిరి తిరిగి ప్లాట్ ఫారము చివరికి వెళ్ళి కనుమరుగైపోయాడు. శ్రీ సాయి ఈ వ్యక్తి రూపములో వచ్చి నానుండి అయిదురూపాయల దక్షిణ స్వీకరించారనే భావనతో నా రెండు చేతులు పైకి యెత్తి ఆ వ్యక్తికి నమస్కరించాను.

................జై సాయిరామ్

❖❖❖❖❖

08:00 - 10:00 AM Sydney Time on Sat
02:30 - 04:30 AM India time
16:00 - 18:00 Hrs New York Time (Day -1 or Fri)
[ For India/US +1 Hour during Australia Winter Time]

Listen to Radio on 2TripleO FM 98.5 or DAB 985 or

You can also listen on PC/ internet, the URL is:
https://2tripleo.com.au/en-au/
http://s7.viastreaming.net/8500/m/

The program can also be listened over phone-audio by dialling: **+61 2 8080 5650**

via **TuneIn** App on **Android | iPhone**

**తెలుగువాణి – ఆస్ట్రేలియా స్వరవాహిని**
**2TripleO FM98.5 MHz**
**DAB 985**
**Saturdays 08:00 – 10:00AM Sydney Time**

27 సంవత్సరాలుగా సిడ్నీ తెలుగువారిని ప్రతి శనివారం ఉదయం 08:00 – 10:00 గంటల వరకు, మంచి మంచి అంశాలతో అలరిస్తూ, 25 ప్రసారకుల స్వచ్ఛంధ సేవలతో రేడియో కార్యక్రమాలను అందిస్తున్న తెలుగువాణి కార్యక్రమాలను
2TripleO FM 98.5 అలవరసాలపై
**వినండి. వినిపించండి. వింటూ ఉండండి.**
ప్రసారకులుగా కార్యక్రమాలు అందించాలనే ఆసక్తి ఉన్నవారు;
కారక్రమాలకు ఆర్ధికంగా ప్రోత్సాహం అందించ తలచుకున్నవారు;
వ్యాపార ప్రకటనలను ఇవ్వదలచుకొన్నవారు;
మా కార్యక్రమాలపై అభిప్రాయాలను తెలియచేయాలనుకొనేవారు – సంప్రదించండి:

శ్రీ సారధి మోటమఱ్ఱి, 0430 022 130 or vani@sydneytelugu.org

**https://www.facebook.com/TeluguVaniSydney**

❖❖❖❖❖

## క్లిష్టమైన తెలుగు పదాలకు అర్థాలు

ఘాసం = పచ్చిక,

ఘృతము = నెయ్యి, నీరు

ఛురిక = చురకత్తి

ఫుల్లము = వికసించినది, విరిసినది

ఫేనము = సముద్రపు నురుగు

❖❖❖❖❖



# శివా, ఎక్కడున్నావు?

- శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్

వలిమల పైన - సొగసుగ చెలగే
బేసికన్నుల దొర, నా దొరా!
కలియుగ బాధల కుములుచు వేగే
నాదు వెతలను వినవా, నా దొరా? ||

1. పగలంత కూటికై ఆరాటము,
రేయేమొ కోరికల చెలగాటము,
నిముసమ్ము నిను తలువ నిలుకడ లేదు,
నిఖిలేశ! నీ దయకు యోగ్యత లేదు. ||

2. ఎడద సవ్వడులు ప్రతి ఒక ఘడియ
మృత్యుయాత్రలో పదధ్వనులాయెను
తొండపువేలుపు తండ్రీ! నీ దయ కలుగక
బ్రతుకే గండమాయెను. ||

3. స్మరణము చేతనె తరణమిడుదువని
హర హర యనగనె, భవభయ హరమని
నిను ధ్యానింతును శివమ్, శంకరమ్,
త్వమేవ శరణమ్, మమ దేహి అభయమ్ ||

శివయ్య కన్నుల నింఛి అశృవులు స్రవిస్తున్నాయి.

ఈశ్వరుడిని తలుచుకుంటేనే అతడి శరీరంలో అలౌకికమైన పులకరింత!

మనసులో అతీంద్రియమైన తాదాత్మ్యత!

శివయ్య వంటవాడు.

అది అతడికి వంశపారంపర్యంగా అబ్బిన విద్య.

పారంపర్యంగా వస్తున్న ఈ సంప్రదాయానికి అడ్డుకట్ట వేద్దామని అతడి తల్లి ప్రయత్నించినా, అతడి తండ్రి మాత్రం పొసగనివ్వలేదు. తనకి తోడుగా వుంటాడని, బాల్యంలోనే శివయ్యని కూడా తనతో వంటపనులలోకి తీసుకుపోతుండేవాడు.

అటువంటి శివయ్య బాల్య, కౌమారావస్థలు దాటి, యవ్వనంలోకి అడుగు పెట్టేసరికి, అతడికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ప్రసాదించి, అతడి తలిదండ్రులు శివసాయుజ్యాన్ని పొందారు.

తాను దూర కంత లేనప్పుడు మెడకో డోలు వద్దనుకుని బ్రహ్మచారిగానే మిగిలిపోయాడు శివయ్య.

శివయ్యకి జీవితంలో ఒకే ఒక్క కోరిక వుంది.

అది దినదిన ప్రవర్ధమానమవుతూ వచ్చి, అతడి మనసునంతా సంపూర్ణంగా ఆక్రమించుకుని, అతడి నిద్రని, మనశ్శాంతిని హరించివేసి పీడించసాగింది.

అతడికున్న కోరిక................

కాటికి పోయేముందు ఒక్కసారన్నా కాశీకి పోయి, ఆ తల్లి గంగమ్మ ఒడిలో సేదదీరి, ఆ తండ్రి విశ్వేశ్వరయ్యని తనివి తీరా దర్శించుకోవాలని!

ఐతే శివయ్యకి తన కోరిక తీరే మార్గం మాత్రం కనుచూపు మేరలో ఎక్కడా కనిపించటల్లేదు.

కారణం?

అతడి అంతంత మాత్రపు సంపాదన అతడి జీవితాన్ని ఎదుగు బొదుగు లేకుండా సాగించడానికి మాత్రం సరిపోతోంది. ఎంతో పట్టుదలగా పాతికో పరకో నిలవ చేయగలిగినా, ఆ మరుక్షణాన్నో, మర్నాడో ఆ పరకలని అధికధరలనే గోముఖవ్యాఘ్రం నమిలేసి పోయేది!

కాశీకి వెళ్ళివచ్చిన వాళ్ళు కాశీతాడు తెచ్చి శివయ్యకిస్తే అతడికి పండగలాగే అనిపిస్తుంది. సాక్షాత్తు ఆ విశ్వేశ్వరుడే అవధరించి, తనని ఆశీర్వదించాడన్నట్లు భక్తిప్రపత్తులతో పులకరించిపోయే వాడు. కాశీనించి వచ్చిన త్రాటికే తనలో అంత పరవశం కలుగుతోంటే, సాక్షాత్తు ఆ విశ్వేశ్వరుణ్ణి దర్శించుకోగలిగితే - అబ్బో, ఇంక తన జీవితానికి పరమార్థం లభించినట్లే అనిపించేది శివయ్యకి.

ఈ గుండె పిలుపు, ఓ వేలుపూ!
నీకందేనా? లేక, ఈ జీవి చరితము
ఇలవేలుపూ, ఇక ముగిసేనా?
ఈ గుండెపిలుపు నీకందేనా? ||

1. బిల్వదళముల సవ్వడి,
విని, నీవస్తివని వడివడి
ఘడియ ఘడియకు తడబడే
ఈ గుండె పిలుపు నీకందేనా? ||

2. తనువు వల్లరి, సరి, సరి,

జాబిలేమో ఒక విరి!

నీదు కరుణకు నోచలేదు

మోక్షపథమును చేరలేదు

చషకమందున విషము నింపి

గుండెగతులను నిలిపివేసి

ముక్తినిమ్మని మోకరిల్లే

ఈ గుండె పిలుపు నీకందేనా?

అని కన్నీళ్ళతో పాడుకుంటూండేవాడు శివయ్య.

ఈ ఆదాయ వ్యయాల దోబూచులాటలో, ఈ ఆశయసాధన కోసం అంతరంగ కురుక్షేత్రంలో జరిగే ధర్మయుద్ధంలో ఎప్పటికైనా తన పంచేంద్రియాల పాండవులకి విజయం లభించకపోతుందా అన్న నిరీక్షణలోనే శివయ్య ముప్ఫైనాలుగు వసంతాలు ఖర్చు పెట్టేసాడు.

శివయ్యకి ఆదాయం పెరగక పోయినా, పేరు ప్రతిష్టలు మాత్రం బాగానే పెరిగాయి.

అతడిది అమృతహస్తమని, అతడు వంట చేస్తే, నలభీములు కూడా అత్రంగా విందుకు రావలసిందేనని మృష్టాన్నప్రియులు సిద్ధాంతీకరించారు.

ఆ పేరు ప్రతిష్టలే కొడిగడుతున్న అతడి ఆశల దివ్వెకు ఒకనాడు ఊపిరి పోసాయి!

అతడి ఊరు నించి కొంతమంది కాశి, రామేశ్వరం, గయ, ప్రయాగ మొదలైన పుణ్యక్షేత్రాల సందర్శనానికి వెళ్తున్నారు. వారంతా కలిసి ఒక కంట్రాక్టరు ఏర్పాటు చేసిన రెండు టూరిస్టు బస్సులలో మరొక ఇరవయి రోజులలో బయలుదేరుతున్నారు. ఉత్తరాదికి వెళ్తున్నారు కనుక, ఆ వంటలు వాళ్ళకి వంటబట్టవు కనుక, తమతో ఒక మంచి వంటవాడిని కూడా తీసుకెళ్తే బాగుంటుందనుకున్నారు. దాంతో శివయ్య పంట పండి, వంటవాడిగా వాళ్ళని అనుసరించే భాగ్యం కలిగింది.

ఇంక శివయ్య ఆనందానికి అవధులు లేవు. తన జీవితం ధన్యం కాబోతోందన్న ఆనందాతిశయంలో అతడికి కంటిమీద కునుకు కూడా రావటల్లేదు.

తను కాశి వెళ్తాడు. అక్కడ గంగమ్మ తనని లాలించి, లాల పోసి, నాన్న ఒడిలోకి తీసుకువెళ్తుంది!

తను ఎక్కువ ఉద్విగ్నతకి ఏమైనా సరే, లోను కాకూడదు. ఎందుచేతనంటే, ఆ పరిస్థితిలో తన కళ్ళు చెమరిస్తే విశ్వేశ్వరుడి దర్శనం మసకబారవచ్చు. అంచేత నిశ్చలంగా వుండి పరమేశ్వరుడిని దర్శించుకోవాలి. అంతేకాదు, ఆయనకి నమస్కరించేటప్పుడు కళ్ళు కూడా మూసుకోకూడదు! కళ్ళు తెరిచే ధ్యానించుకోవాలి!

ఆ పైన గయ వెళ్ళి అక్కడ తనకి తనే శ్రాద్ధకర్మలు జరిపించుకోవాలి!

చాలు! ఇంక తనకి ఇహపర సాధన జరిగినట్లే! ఇహంలో ఎన్నాళ్ళున్నా మనశ్శాంతితో బ్రతుకుతాడు. పరానికి ప్రయాణం కూడా సంతృప్తితో చేస్తాడు.

ఆ తర్వాత కైలాసంలో ఆ తండ్రి దగ్గిర ఏ భృంగీశ్వరుడిగానో మిగిలిపోతాడు.

'ఈ విధంగా నా జన్మ చరితార్థం చేస్తున్నావా శివా?' అనుకుంటూ తన్మయత్వాన్ని పొందేవాడు.

"శివా శివా అని స్మరియించు
పాపం, తాపం హరియించు
భుజగభూషణుని నుతియించు
ఆరువైరులను వధియించు
భూతంలో నీవేమి చేసినా
భూతనాథుడే భావి కాచెను ||'

'ఆహా, స్వామీ! ఎంత ధన్యుడ్ని కాబోతున్నాను దేవదేవా!'

అక్కడ్నించి అనుక్షణం శివయ్యకి తన ప్రయాణం గురించిన ఆలోచనలే!

ప్రతిరాత్రి అతడికి ముక్కంటి గూర్చిన కలలే!

ఒక్కొక్క రోజు ఒక్కొక్క యుగంలా గడుస్తోంది శివయ్యకి.

వాళ్ళు మాఘబహుళ సప్తమి నాడు బయలుదేరుతారట. మాఘబహుళ త్రయోదశి నాటికి, అంటే మహాశివరాత్రికి కాశి చేరుకుంటారట. ఆ పర్వదినాన కాశీవిశ్వేశ్వరుడిని దర్శించుకుంటారట.

'సప్తమి ఇంకా రాదేం? ఆ తిథి రావడానికి ఇన్ని యుగాలు పడుతుందా?'

శివయ్యకి చాలా అశాంతిగా వుంది.

ఏమేం వస్తువులు అక్కడ అవసరముంటాయో, అవన్నీ ఒక చిట్టా తయారు చేసాడు. ఏదీ మర్చిపోవడానికి వీలు లేదు. అందుకని రోజూ ఆ చిట్టాని పరిశీలించుకునేవాడు. రోజూ ఏదో ఒక కొత్త వస్తువు గుర్తుకు వచ్చేది. అన్నీ జాగ్రత్తగా సర్దుకునే వాడు. మళ్ళీ అసంతృప్తి. అన్ని మూటలూ తిరిగి విప్పేసి మళ్ళీ సర్దుకునేవాడు. కాశీకి వెళ్ళేలోపున తనకేమీ కాకూడదని, ఏ అనారోగ్యమూ కలగకూడదని పదే పదే శివపంచాక్షరి జపించుకునేవాడు.

ఇలా అతడు ప్రయాణసన్నాహాలు చేసుకుంటూ వుండగా, ఆఖరికి అతడి కోరిక మేరకి ప్రయాణం రోజు రానే వచ్చింది.

ఆ విశ్వేశ్వరుడి కరుణాకటాక్షం వల్ల ఏ ఆటంకమూ లేకుండా అతడు కూడా యాత్రికులతో పాటు బస్సెక్కాడు.

అప్పటికి శివయ్యకి కొంచెం మనస్తిమితం చిక్కింది.

'అమ్మయ్య! బస్సులోకి వచ్చిపడ్డాను. ఇంకేమీ ఇబ్బంది లేదు. అంతా సజావుగానే జరుగుతుంది.' అని సమాధానపడ్డాడు.

బస్సులు కాశీ చేరుకున్నాయి.

అంతా ముందే ఏర్పరుచుకున్న సత్రంలో దిగారు.

అక్కడినించి హడావిడి మొదలైంది. ఎవరికి వారు గంగాస్నానానికి కావల్సిన సరంజామా తీసుకుని బయలుదేరుతున్నారు.

శివయ్య కూడా గబగబా దంతధావనం ముగించుకుని, తుండుగుడ్డలు, పసుపు, కుంకుమ, కొబ్బరికాయ లాంటివన్నీ ఒక సంచీలో కుక్కుకుని, వాళ్ళ దగ్గిరకి చేరుకున్నాడు.

అప్పుడే వచ్చింది అసలైన ఇబ్బంది!

ఆ యాత్రలు ఏర్పాటు చేసిన కంట్రాక్టరు, పేరు చక్రపాణి, గబగబా శివయ్య దగ్గిరికి వచ్చాడు.

'అయ్యా, శివయ్యగారూ! ఎంతవరకూ వచ్చాయి ఏర్పాట్లు?'

శివయ్య అయోమయంగా అడిగాడు.

'ఏం ఏర్పాట్లు?'

చక్రపాణి విసురుగా అన్నాడు.

'బాగుందండీ. మీ వ్యవహారం చూస్తుంటే, మీరు కూడా ఇన్ని వేలు పోసి టిక్కట్లు రిజర్వు చేయించుకుని వచ్చిన యాత్రికులతో సమానంగా జల్సాగా తిరుగుదామనుకుంటున్నట్లున్నారే? వాళ్ళు గంగాస్నానం చేసి రాగానే, వాళ్ళకింత టిఫిను చేసిపెట్టి, పాలో, కాఫీలో, టీలో వాళ్ళ మొహాన కొట్టద్దూ? పిల్లలుంటారు, పాపలుంటారు, ముసలీ, ముతకా వుంటారు. వాళ్ళకి వేళకింత కడుపులో పడకపోతే ఆ పరంధాముడి సంగతెలా వున్నా, ఆత్మారాములు ఆరళ్ళు పెట్టేయరూ? ఊఁ! గబగబా చేయండి. ఈ పూట ఎక్కువమంది ఉపవాసాలే వుంటారు కనక, ఎక్కువగా పదార్థాలు వండి తగలెయ్యక, తక్కువ మోతాదులో ఉప్మా చేసి పడెయ్యండి. అంతగా సరిపోకపోతే, ఉప్మా చెయ్యడం ఎంతసేపు? మళ్ళీ మరికాస్త వండి తగలేద్దురు గాని. ఊఁ! ఇంక త్వరగా కానివ్వండి.'

ఇంక శివయ్యకి మాట్లాడటానికి అవకాశమివ్వకుండా చక్రపాణి యాత్రికుల నుద్దేశించి అన్నాడు.

'అయ్యలారా! అమ్మలారా! భక్తశిఖామణులరా! మీరంతా బస్సులెక్కితే, మనం వెళ్ళి గంగలో మునిగి వద్దాం. ఆకలేస్తే ఆగలేని వాళ్ళుంటారు. కనక వాళ్ళకి టిఫిన్లు రెడీ అవుతున్నాయి. ఆ కార్యక్రమాలు త్వరగా ముగించుకుంటే, ఆ పైన అందరం కాశీవిశ్వనాథుడ్ని దర్శించుకుని తరిద్దాం. పదండి.'

శివయ్య బిక్కమొహం వేసుకుని చూస్తూండగానే అందరూ, 'హరహర మహాదేవ్!' అని భక్తిపారవశ్యంతో నినాదాలిస్తూ బస్సులెక్కేసారు.

మరు క్షణంలో బస్సులు రయ్యిమంటూ గంగానది వైపు పరుగులు తీసాయి.

శివయ్య మనస్సు విలవిల్లాడిపోయింది.

'ఏమిటీ? కాశీ దాకా వచ్చి గంగాస్నానం చెయ్యలేక పోవడమా? పరమేశా! ఏమిటి నాకీ పరీక్ష?' అని కుమిలిపోయాడు.

కాని అది వాస్తవమే కదా? తనేం డబ్బులిచ్చి యాత్రలు చేస్తున్నాడా? అదిన్నీ కాక, తను కూడా పల్లకి ఎక్కితే మోసేదెవరు? వాళ్ళు స్నానాలు చేసిరాగానే ఫలహారాలు వండి వడ్డించవలసిన బాధ్యత తనదే కదా? చక్రపాణి అన్నదాంట్లో అసమంజసమేముంది?

పైగా విజయవాడలోని ప్రతి ఇంటి కుళాయి లోంచి కృష్ణమ్మ తల్లే జాలువారుతుంది.

అలాగే ఇక్కది కుళాయిల్లోంచి కూడా గంగమ్మ తల్లి కాక వేరెవరు వచ్చి సేద దీరుస్తారు?

అందుకని ఈ గంగలోనే స్నానమాడి, వాళ్ళు వచ్చేసరికి గబగబా టిఫిన్లు పెట్టేస్తే, ఆ పైన వాళ్ళతో పాటు ఆనందంగా విశ్వనాథుడి దర్శనానికి పరుగులెట్టవచ్చు.

ఈ మాత్రం విషయానికి మనసు పాడు చేసుకుని ఆలోచిస్తూ కూర్చుంటే పుణ్యకాలం కాస్తా గడిచిపోతుంది.'

శివయ్య హడావిడిగా కుళాయి కింద 'అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగ తోపివా యః స్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాభ్యాంతర శ్శుచిః' అనుకుంటూ స్నానం ముగించాడు. అ పైన గబగబా వంట కార్యక్రమం లోకి వెళ్ళిపోయాడు.

వెళ్ళిన వాళ్ళంతా ఒక గంటలో తిరిగి వచ్చారు.

రాగానే ఫలహారాల మీద దండయాత్ర సాగించారు.

చక్రపాణి వాళ్ళతో అంటున్నాడు.

'అయ్యలారా! అందరూ గబగబా ఫలహారాలు ముగించి, మళ్ళీ బస్సులెక్కేస్తే విశ్వేశ్వరాలయానికి వెళదాం. అసలే అక్కడ చాలా రద్దీగా వుంటుంది.'

మళ్ళీ శివయ్యకేసి తిరిగి అన్నాడు, 'అయ్యా శివయ్యగారూ! ఈ ఫలహారాల తంతు పూర్తి కాగానే గబగబా వంట కార్యక్రమం మొదలుపెట్టండి. మేము సరిగ్గా పన్నెండున్నరకల్లా వచ్చేస్తాం. భోజనాలు కాగానే మళ్ళీ మిగతా చోట్లన్నీ చూడడానికి వెళతాం. ఈ లోపు మీరు రాత్రి భోజనాలు రెడీ చెయ్యండి. భోజనాలు కాగానే రాత్రికి రాత్రే బయలు దేరేస్తాం. ఈ కార్యక్రమమంత సవ్యంగా జరగాలంటే అంతా మీ చేతుల్లోనే వుంది. మీరు వేళకి వండి వడ్డించకపోతే అంతా రసాభాస అయిపోతుంది.'

శివయ్యకి ఒళ్ళు జలదరించింది!

'అంటే, తను................... విశ్వేశ్వరాలయానికి వెళ్ళటం లేదా? గంగాస్నాన ఫలం ఎటూ లభించలేదు. కాని, గుడికి తను వెళ్ళద్దూ?'

అతడి కళ్ళనించి ఆగకుండా కన్నీళ్ళు ప్రవహిస్తున్నాయి.

'పరమేశా! నాకు ఇదెక్కడి శిక్ష విధించావు స్వామీ? నీ యింటి గుమ్మం దాకా రానిచ్చి, ఇంటిలోకి అడుగు పెట్టనివ్వకుండా చేస్తున్నావా స్వామీ? నేను ఏ జన్మలో ఏ ఘోరపాపం చేసానని నాకింత శిక్ష విధిస్తున్నావు తండ్రీ?'

'అమ్మా, అన్నపూర్ణమ్మ తల్లీ! చూసావమ్మా మీ ఆయనగారి వరస? నా మీద, ఈ బడుగు బాపడి మీద కక్ష కట్టేసాడమ్మా! నేను తనని చూడకూడదట! అంతటి పాపాత్ముడినా తల్లీ? నువ్వన్నా చెప్పమ్మా. మీ కొడుకుని ఇలా శపించటం తగునా తల్లీ?'

పోనీ, నేను దుర్మార్గుడినే. రౌరవాది నరకాల్లో శాశ్వతంగా కాపురం పెట్టాల్సినంతటి పాపాత్ముడినే. కాని, అమ్మా! కుపుత్రో జాయేత్, క్వచిదపి కుమాతా న భవతి.'

'నేను నీకు కుపుత్రుడినే కావచ్చు తల్లీ! కాని నువ్వు నాకు కుమాత వవుతావా అమ్మా? అది భావ్యం కాదు కదా?'

శివయ్యకి ఆశ చావలేదు. వెళ్ళి చక్రపాణి ఎదర నిలుచుని చేతులు జోడించాడు.

చక్రపాణి చిరాగ్గా అడిగాడు.

'ఏమిటండీ?'

శివయ్య దీనంగా అన్నాడు.

'అయ్యా! నాకు కూడా విశ్వనాథుణ్ణి దర్శించుకోవాలని వుందండీ.'

చక్రపాణి పగలబడి నవ్వాడు.

'బాగుందయ్యా పంతులూ! ఇదుగో నేను కట్టుకున్న ఈ జరీపంచె, ఈ కండువా అన్నీ విప్పేసి నీకిచ్చేస్తాను. ఇవి నువ్వలంకరించుకో. నీ నీరుకావి గావంచా, ఆ చిరుగుల తువ్వాలు నా మొహాన తగలెయ్యి. ఆ అలుగ్గుడ్డలు నేను చుట్టుకుని, పులుసులో పోపు తగలేస్తూ, అన్నం వండి వారుస్తూ అఘోరిస్తాను. వెళ్ళు నాయనా, వెళ్ళు.' అన్నాడు.

శివయ్య మౌనంగా వంటలు చేయడానికి వెళ్ళిపోయాడు.

యాత్రలన్నీ దిగ్విజయంగా ముగిసాయి.

అన్ని స్థలాల్లోనూ ఇదే తంతు. ఇదే తతంగం!

తెల్లవారు జామునే లేచి వాళ్ళందరికీ కాఫీలు, టిఫిన్లు తయారు చెయ్యడం, వాళ్ళు బయట తిరిగి తిరిగి రాగానే వాళ్ళకి భోజనాలు వండి వడ్డించడం, మళ్ళీ వాళ్ళు అన్ని చోట్లకీ హాయిగా వెళ్ళి భక్తి చెల్లించి పుణ్యం సంపాదించుకు రాగానే వాళ్ళకి రాత్రి భోజనాలు, ఫలహారాలు వండి అమర్చడం - ఇంతే!

సత్రం దగ్గర బస్సు దిగితే వంటపని లోకి వెళ్ళిపోవడం, మళ్ళీ బస్సు మరొక ఊరికి బయలుదేరితే అందులోకెక్కి కునికిపాట్లు పడడం!

చివరికి ఆ చేదు అనుభవాలన్నీ మూట కట్టుకుని స్వగ్రామం వచ్చిపడ్డాడు!

శివయ్య ఈ అనుభవంతో చాలా క్రుంగిపోయాడు. జీవితమంటేనే రోత పుట్టింది. జీవించాలంటేనే అసహ్యమేస్తోంది.

'ఆ కాశీ లోనే ఏదన్నా జాడ్యమొచ్చి ఊపిరాగిపోతే గంగలోకి తోసేద్దురు కదా? అలాగన్నా మోక్షమొచ్చి వుండేది కదా?' అని విలపించేవాడు.

కొన్నాళ్ళిలా గడిచాయి.

శివయ్యకి తగిలిన గాయం కొద్ది కొద్దిగా మానసాగింది.

మళ్ళీ శివయ్యలో పాత కోరికలు పడగలు విప్పి నర్తించసాగాయి.

'పరిస్థితులన్నీ నాకు వ్యతిరేకంగా వుండుగాక! ఆ పరమేశ్వరుడే తల్లి భవానీతో కలిసి తన దగ్గరికి రానివ్వకుండా నన్ను తరిమెయ్యడానికి ప్రయత్నించు గాక! కాని, నేను ఎవర్ని? నేనూ శివయ్యనే! ఆయన హాలాహలాన్ని మింగి చిరునవ్వులు చిందించగలిగాడు. కనుక నేను కూడా ఎన్ని ఆటంకాలొచ్చినా, మొక్కవోని ధైర్యంతో, మొండిపట్టుదలతో అనుకున్నది సాధించితీరతాను. మరణించేలోగా నా కోరిక తీర్చుకుని మరీ చస్తాను.'

శివయ్య తన మీద తనకే కలిగిన సానుభూతితో కన్నీళ్ళు వంపుకున్నాడు.

మళ్ళీ మొండిపట్టుదలతో కసిగా నవ్వుకున్నాడు.

'అవును. ఇవాళ్టి నుంచి నా తపస్సు మొదలవుతోంది. పైస పైస కూడబెడతాను. కడుపు కట్టిపెట్టుకుంటాను. కూటికీ, గుడ్డకీ కూడా ఖర్చు పెట్టకుండా కక్కుర్తి పడి ఆదా చేస్తాను. ఎన్ని సంవత్సరాలయినా సరే, నాకు వృద్ధాప్యం వచ్చేసినా సరే, సరిపడినంత సొమ్ము పోగు చేసి, అటువంటి టూరిస్టు బస్సులోనే ప్రయాణం చేసి, కాశి, రామేశ్వరం, గయ అన్నీ చూసి వస్తాను. కాని ఈ సారి వెళ్ళేటప్పుడు వంటవాడిగా వెళ్ళను. యాత్రికుడి హోదాలో వెళ్తాను. అన్నీ కరువు తీరా చూస్తాను. ఆ విశ్వనాథుడ్ని దర్శించి తీరతాను. ఆ గయలో నాకు నేనే పిండప్రదానం చేసుకుని తరించి తీరతాను!'

ఇప్పుడు శివయ్య జీవితానికి ఒక ధ్యేయం ఏర్పడింది.

ఆ ధ్యేయసాధన కోసం ఒక దృఢసంకల్పంతో కృషి చెయ్యసాగాడు.

ఒక సరదా లేదు, ఒక సంబరం లేదు. ఒక పావలా ఖర్చు పెట్టాలంటే గుండె గిలగిల లాడేది.

ఈ విధంగా శివయ్య పధ్నాలుగేళ్ళ జీవనవాసం చేసాక, శారీరకంగా క్రుంగి, కృశించి, ఎముకల పోగులా మిగిలిపోయాక, ఏభయ్యో పడిలోకి ఇంచుమించు అడుగు పెట్టే వేళకి, తను పోగు చేసిన సొమ్మునంతా లెక్కపెట్టుకుని, తృప్తిగా తలాడించుకుని, ఆత్మవిశ్వాసంతో, పధ్నాలుగు సంవత్సరాలుగా ఉగ్గబట్టుకున్న నిశ్వాసను దీర్ఘంగా విడిచి, కంట్రాక్టరు దగ్గిరకి వెళ్ళాడు.

ఆ కంట్రాక్టరు పేరు అమృతపాణి. అతడు కీర్తిశేషుడైన చక్రపాణి గారి సుపుత్రుడు.

తండ్రి అడుగుజాడల లోనే అతడు పయనిస్తూ, యాత్రా స్పెషల్సు ఏర్పాటు చేస్తూ నాలుగు రాళ్ళు కూడబెట్టుకుంటున్నాడు.

మరి పదిహేను రోజులలో బస్సులు బయలుదేరతాయట!

అన్ని పుణ్యప్రదేశాలనీ సందర్శించుకుంటూ మహాశివరాత్రి నాటికి కాశి చేరుకుంటారట!

శివయ్య తృప్తిగా తల పంకించి కట్టవలసిన డబ్బు కట్టి రసీదు తీసుకుని తేలికబడ్డ హృదయంతో ఇంటికి చేరుకున్నాడు.

అక్కడినించి విశ్వనాథుడితో మనసులో ఛాలెంజి చేసి గర్వంగా నవ్వుకునేవాడు.

'చూసావా పరమేశా? నువ్వు నా మీద శీతకన్నేసావు. కాని నేనేం తక్కువ వాడిని కాను సుమా? రావణాసురుడు, భస్మాసురుడు లాంటి అసురాధములే దురుద్దేశ్యాలతో నిన్ను ధ్యానిస్తే, ఉబ్బులింగడివైపోయి, వాళ్ళు కోరిన ఘాతుకపు వరాలన్నీ ప్రసాదించి పడేసావు. అటువంటిది, నేను నిన్ను కేవలం నీ దర్శనభాగ్యం ప్రసాదించవయ్యా స్వామీ అంటే, వేడుకుంటే, అతి దీనంగా ప్రార్థిస్తే, దానికి పెద్ద అట్టహాసం చేసి, నన్ను నిర్లక్ష్యం చేసేసి, నన్ను అవమానాల పాలు చేసేసి, నిశ్చింతగా, నిర్లిప్తంగా వుండిపోయావు!'

'ఇప్పుడు చూడు!'

'నా భక్తి గొప్పదో, నీకు నా ఎడల వున్న విరక్తి గొప్పదో ఋజువు కాబోతోంది.'

'ఆరు నూరైనా, అటు సూర్యుడిటు పొడిచినా, సప్తసముద్రాలూ ఉప్పొంగి ప్రళయమే ఏర్పడినా, ద్వాదశార్కోదయమయి సృష్టి యావత్తూ భస్మీపటలమయి పోయినా, నీ బిడ్డడు - ఈ శివయ్య - వారణాసికి వచ్చితీరతాడు.'

'నీ గంగమ్మతో తన గోడంతా చెప్పుకుని, ఆమె కన్నీళ్ళలో, ఆ చన్నీళ్ళలో తానమాడి, నీ చెంతకు వచ్చి, నీ దర్శనం చేసుకుని వంచించబోయిన విధిని పరిహసించి తరిస్తాడు!'

శివయ్యకి చాలా కసిగా వుంది.

తను అనుకున్నది ఇన్ని సంవత్సరాల ఘోరతపస్సు తర్వాత, ఇన్ని వేల ఘడియల కఠోర సాధన తర్వాత కార్యరూపానికి తీసుకురాబోతున్నాడు.

అనుకున్న శుభ ముహూర్తానికి బస్సులు బయలుదేరాయి.

ఇక శివయ్యలో వైరాగ్యం ఉప్పెనలా వచ్చేసింది!

సర్వకాల సర్వావస్థల యందు శివపంచాక్షరి జపించుకుంటూ, ఏకాగ్ర చిత్తంతో పరమేశ్వరుని ధ్యానించుకుంటూ ప్రయాణం సాగించాడు.

అతడి భక్తి తత్పరతకి, అతడి నిశ్చల చిత్తానికి తోటి ప్రయాణికులు చాలా అబ్బురపడ సాగారు.

కొందరైతే అతడి భక్తి పారవశ్యాన్ని, జప తీవ్రతని చూసి, ఇతడికేమన్నా జరగదు కదా అని భయం కూడా పడ్డారు.

ఐతే ఏ ఇబ్బందులూ ఎదురవకుండా బస్సులు వారణాసికి చేరుకున్నాయి.

శివయ్య మనసులో ఏదో తెలియని పారవశ్యం! ఒళ్ళంతా ఏదో లోకంలో విహరిస్తున్న అనుభూతి!

ఈ పార్థివ శరీరం తనది కాదని, ఈ శరీరంలో వున్న ఆత్మ మాత్రమే తానని, తాను అంటే, ఈ ఆత్మ పరమాత్మని చేరుకోవడం కోసమే ఈ కాశికాపురికి ఏతెంచానని శివయ్యకి అనిపించసాగింది.

బస్సులు సత్రం దగ్గర ఆగాయి.

శివయ్య ఒక సంచి నిండా పూలూ, పళ్ళూ, పసుపు, కుంకుమ, ఇంకా ఇతరత్రా సరంజామా అంతా పెట్టుకుని గంగాస్నానానికి బయలుదేరాడు.

అంతలో కంట్రాక్టరు అమృతపాణి తమతో వచ్చిన వంటవాడితో ఏదో గొడవ పడుతుండడం అతడికి కనిపించింది. ఏమిటా అని అటు వెళ్ళాడు.

అమృతపాణి వెకిలిగా నవ్వుతూ బొంగురు గొంతుతో అరుస్తున్నాడు.

'బాగుందయ్యా పంతులూ! ఇదుగో, నేను కట్టుకున్న ఈ జరీపంచె, ఈ కండువా అన్నీ ఇప్పుడే విప్పేసి నీకిచ్చేస్తాను. ఇవి నువ్వలంకరించుకో. నీ నీరుకావి పంచె, ఆ చిరుగుల తువ్వాలు నా మొహాన తగలెయ్యి. ఆ అలుగ్గుడ్డలు నేను చుట్టుకుని, పులుసులో పోపు తగలేస్తూ, అన్నం వండి వారుస్తూ అఘోరిస్తాను. వెళ్ళు నాయనా, వెళ్ళి గంగలో మునిగి, శివదర్శనం ఛేసుకుని రా!'

అమృతపాణి వికృతంగా నవ్వుతున్నాడు!

కర్ణకఠోరంగా నవ్వుతున్నాడు!

ఆ వంటవాడు వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు.

శివయ్య ఆ వంటవాడి కేసి చూసాడు.  అతడికి సుమారు డబ్బయి అయిదేళ్ళుండ వచ్చు.  మనిషి కాస్త ఆరోగ్యంగానే కనిపిస్తున్నా, అంత వయసు పైబడ్డ వాడు ఏ క్షణాన్నయినా రాలిపోక తప్పదు.

శివయ్య అతడి దగ్గరకి వెళ్ళి జాలిగా భుజం మీద చెయ్యి వేసాడు.

ఆ వంటవాడు ఏడుస్తూ అన్నాడు.

'చూడండయ్యా!  ఒక్కసారన్నా కాశికి వచ్చి, గంగలో మునిగి, ఆ విశ్వనాథుడ్ని దర్శించుకోవాలని ఈ జీవితమంతా తాపత్రయ పడ్డాను.  కాని ఇంటి గుమ్మం దాకా వచ్చి ఇంట్లోకి ప్రవేశించలేక పోతున్నాను.  నా జీవితం దారుణంగా వ్యర్థమయి పోయిందయ్యా.  ఇక నేను బ్రతకడం కూడా అనవసరం.  అయినా ఇంత వయసు వచ్చి ఇక నేను బ్రతికుండేది కూడా కల్ల!'

శివయ్య అతడ్ని అనునయిస్తూ అన్నాడు.

'చూడండయ్యా!  నేను కూడా వంటవాడినే.  కాని మీలా ముదివగ్గును మాత్రం కాను.  నాకు నలభయి ఎనిమిది ఏళ్ళే.  ఆ విశ్వనాథుడు కరుణిస్తే, ఇంకా నేను చాలా కాలం బ్రతుకుతాను.  అందుకని నాకు మళ్ళీ ఎప్పుడైనా కాశీకి రావాడానికి, గంగలో స్నానమాచరించడానికి, విశ్వనాథుడ్ని దర్శించుకోవడానికి పుష్కలంగా అవకాశాలున్నాయి.  మీరేమీ సంకోచించకుండా ఈ సంచీ పుచ్చుకుని బస్సెక్కండి.  మథన పడకుండా గంగలో స్నానం చెయ్యండి.  అక్కడినించి గుడికి వెళ్ళి సంతోషంగా, నిర్మల చిత్తంతో, నిశ్చల ధ్యానంతో విశ్వనాథుడ్ని దర్శించుకోండి.  నేను మనస్పూర్తిగా మిమ్మల్ని వేడుకుంటున్నాను.  ఈ అవకాశాన్ని వినియోగించుకోండి.'

అతడేమీ అనేలోగానే శివయ్య అతడి చేతిలో సంచి కుక్కి, తాను నీరుకావి గావంచా చుట్టుకుని వంటశాల వైపు సాగిపోయాడు.

కాని ఇప్పుడు శివయ్య మనసులో బాధ లేదు.  వ్యథ లేదు.  దుఃఖం లేదు.  అసంతృప్తి లేదు.  నిరాశ లేదు.  చింత లేదు.

అతడికేదో జ్ఞానోదయమైనట్లు అనిపించసాగింది.

ఆ విశ్వనాథుడు ఎక్కడ లేడు గనుక?  మనసనే ఈ మందిరంలో, ఈ గుండె గుడిలో ఇన్ని సంవత్సరాలుగా గూడు కట్టుకుని శాశ్వతంగా నిలిచిపోయాడే?  ఇంకా వెర్రివాడిలా ఆయన కోసం ఎక్కడెక్కడో ఎందుకు వెతకాలిట?

'అవును శివయ్యా!  నువ్వు ఈ నిరుపేద శివయ్య గుండెలో ఎప్పట్నించో బందీవై పడివున్నావు.  ఇంత కన్నా మహద్భాగ్యం నాకేలనయ్యా పరమేశా?' అని అనుకుంటూ కన్నుల నించి ఆనందాశృవులు రాలుతుండగా కూరలు తరగసాగాడు.

చెమరించిన అతడి హృదయం తన్మయంగా పాడుకుంటోంది!

'అహరహం ఇహంలో హాలాహలం!

హరా, హరా అనుకొంటే పీయూషం!

ఇహం పైన వ్యామోహం వదలుకొంటే

అహం వీడి నిను నీవు తెలుసుకొంటే

అనుక్షణం ఉల్లాసం!

ఇహమందే కైలాసం!

1. మూడు పుండ్రములు ధరియించు

మూడు తాపములు హరియించు

భుజగభూషణుని నుతియించు

ఆరువైరులను వధియించు

నగజాధీశుని శరణు గొను

సంచితపాపం హరణమను || అహరహం||

2.శివా శివా యని స్మరియించు

హృదయం పావనమొనరించు

నీలకంఠుని ధ్యానించు

లీలగ మోక్షం లభియించు

భూతంలో నీవేమి చేసినా

బూతనాథుడే భావి కాచెను ||అహరహం||




Kashi Viswanath Shivaling

************************

Written by: Shri Peyyeti Ranga Rao,
B-44, D.K. Enclave,
Miyapur,
Hyderabad-500049.
Ph:9912997368.

❖❖❖❖❖




❖❖❖❖❖

## ఆరోగ్యం



**బాదం** - బాదంపప్పులో శరీరానికి కావలసిన ముఖ్యమైన పోషక పదార్థాలు ప్రోటీన్, ఒమేగా 3. 6 ఫాటీ ఆసిడ్. విటమిన్ ఈ, కాల్షియం, ఫాస్పరస్ ఉన్నాయి. ప్రతిరోజు రాత్రి ఐదు బాదం పప్పులను నీటిలో నానబెట్టి, ఉదయం ఆ పప్పులను తింటే మెదడు, కేంద్రనాడీవ్యవస్థ చురుకుగా పనిచేస్తాయి. ముఖ్యంగా చిన్నారులకు తప్పకుండా బాదం పప్పులను ఇలా పెట్టి చూడండి, మీరు కూడా తీసుకోండి.

❖❖❖❖❖





యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవతా

స్త్రీలు ఎక్కడైతే గౌరవింపబడతారో అక్కడ దేవతలు నివాసముంటారు

## అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు



❖❖❖❖❖




❖❖❖❖❖



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగు నారీశిరోమణులలో ఒకరైన శ్రీమతి అరుణ చంద్రాల గారు మహిళలందరికీ శుభాకాంక్షలు అందచేస్తున్నారు. ఇటు తెలుగువారితో, అటు ఆస్ట్రేలియా వారితో సత్ సంబంధాలు పెంపొందిస్తూ వారధిగా ఉంటూ ముందుకు సాగిపోతున్న అరుణ గారు సక్సెస్ ఫుల్ మహిళ అనే చెప్పాలి.

**Global women's Network (GWN):** Along with a group of like-minded service-oriented women started the Global Women's' Network. This organisation provides a platform for new migrants to Australia to foster peer support, information sharing and social networking. GWN is actively involved in helping disadvantaged women deal with difficult situations including domestic violence, spousal disputes, immigration and health care.






## Subcontinent Friends of Labor Team

**Aruna Chandrala**

President of United Telugu Association, President of Global Women's Network, VP SCFOL

Happy to inform our Telugu Community that Labor party has endorsed Aruna Chandrala Garu on Upperhouse ticket in upcoming NSW State elections. Number they gave her is like a token of appreciation for our communities efforts. Smt. Aruna expressed feeling humbled & honoured to be on the ticket.

Belhaven Manor

*a function lounge*

82 Station Street,
Wentworthville-2145

Ph : 02 9631 9000
M : 0415 129 999, 0403 437 683

e-mail : YourBelhaven@gmail.com
web : www.belhavenmanor.com.au


Telugu Association Sydney
తెలుగు అసోసియేషన్ సిడ్నీ
www.sydneytelugu.org
www.facebook.com/sydneytelugu
SIRI SAMPADA
SYDNEY TELUGU ASSOCIATION INC., AND SIRI SAMPADA
PRESENTS
వికారి నామ సంవత్సరం
ఉగాది సంబరాలు 2019
14TH APRIL 2019 SUNDAY, 3:00PM - 9.00PM
Roselea Community Centre, 645-671 Pennant Hills Rd, Beecroft NSW 2119
GUESTS
Speech by
Sri. Chandrabose
lyricist
Songs by
Srmt. Gopika Poornima
Singer
Songs by
Sri. Mallikarjun
Singer
Songs by
Sri. Parthasarathy
Singer and Music Director
TICKET FARES
(Includes dinner)
Book your tickets online at sydneytelugu.org
VIP $50
ADULT $20
CHILD $10
LIFE MEMBER $15
Celebrate this event with...YOUR FAMILY & FRIENDS
SUPPORTED BY
NSW GOVERNMENT Multicultural NSW
THANKS TO OUR PROUD SPONSORS
WestConnex
Faster. Safer. More reliable.
CENTRAL EQUITY
AWARD WINNING MELBOURNE DEVELOPER
OVER 70 PROJECTS DELIVERED AS PROMISED
Apex Dental Centre
Gentle, Caring, Quality Dentistry
WESTMEAD DOCTORS
VINS Taxation Services
TaxNET
Venkat Kantpudi, B.Com, MPA, FIPA, FTIA
Mortgage Broker & Tax Agent
Mobile: 0421374365
SoftLabs
Demands Delivered
Rainbow Dental Practice
@ sydney olympic park
Dr. Shalini Sunkara
Call: 02 8021 5285
INDAUS IMMIGRATION
Home to all your migration needs...
Swagath
Biryani House
PARADISE
Belhaven Manor
Belicious
Mirch Masala
INDIAN CUISINE
lolu ginger
INDIAN CUISINE
ARA VAULTS
Designed by DSLRcrew - 0403226300
For sponsorships, stalls at the venue , contact EC members
Contact: Madhu Byreddy 0425209397 | Ramesh Manne 0401507409 | Murthy Voleti 0402137475
| N Rao Peddada 0456226000 | Hari Kolluri 0425291032 | Mohan Parasu 0419219526
SATEESH BV RAJU (PRESIDENT) | MOBILE: 0408 469 758 | EMAIL: president@sydneytelugu.org


SIRI SAMPADA'S
TELUGU VOICE OF AUSTRALIA
Siri Sampada Coming to Sydney
On 14th APRIL 2019
WHY INVEST WITH US ?
Duplex villas starting at just ₹34.99lakhs
Located right next to a 1000 acre Green Special Economic Zone On Hyderabad - Bangalore NH 44
Assured monthly returns Upto ₹15000 a month
THE WHITE VILLAS
JADCHERLA
+91 98854 54012 - +91 9908502222
SIRI SAMPADA
Trust . Innovation . Tradition
www.sirisampada.com
In Association With
Telugu Association Sydney

# ముసుగు

- శ్రీమతి విజయ గొల్లపూడి, సిడ్నీ

చైతన్య కునికిపాట్లు పడుతున్నాడు. ప్రాజెక్ట్  ప్రెజెంటేషన్ కి టైము ఇంక ఎంతో లేదు. కానీ ఐడియాలేమీ రావటం లేదు. ఇపుడు తను చేసే జాబ్ కి, వెళ్ళబోయే సెమినార్ కి అంశం భిన్నంగా ఉంది. పేరైతే ఇచ్చాడు గాని ఇపుడు చేస్తున్న ఉద్యోగంలో పని వత్తిడివల్ల బుర్ర అసలు ఏమీ పని చేయటం లేదు.

తన క్రింద పనిచేస్తున్న క్యాజువల్ స్టాఫ్ మెంబర్ మేరీని క్యాబిన్ లోకి పిలిచాడు. "ఆ మేరీ! నేను టైపు చేయమన్న డాక్యుమెంటు పని పూర్తయిందా? సరే ఆ పని ప్రక్కన పెట్టు. నేను నీకు ఇంకో పని అప్పచెపుతున్నాను. నువ్వు యూనివర్సిటీలో రిస్క్ మేనేజ్ మెంట్ గురించి చదివావు కదా! ఐతే ఇప్పుడు నేను నీకు ఇవ్వబోతున్న టాస్క్ కూడా దానికి సంబంధించినదే".

"చెప్పండి సార్, నేను ప్రయత్నిస్తాను."

'ఫాక్టర్స్ ఎఫెక్టింగ్ రిస్క్ మేనేజ్ మెంట్, హౌ టూ మేనేజ్ రిస్క్' దీనిగురించి ఏడొందలు పదాలకు మించకుండా నువ్వు నోట్స్ ప్రిపేర్ చేయాలి. పూర్తి కాగానే నా పర్సనల్ ఈ-మెయిల్ కి పంపు, సరేనా?"

"ఒకె సార్."

"ఆ ఇంకో విషయం, ఇది పూర్తి కాగానే నువ్వు వెళ్ళవచ్చు. రేపు పనేమి లేదు. నువ్వు వర్క్ కి రానక్కరలేదు. ఎందుకంటే నేను రేపు వేరే పని మీద బయటికి వెడుతున్నాను."

మేరీ ముఖంలో భావాలేమీ కనిపించనీకుండా, "సరే సార్"అని వెళ్ళిపోయింది.

మేరీ క్రొత్తగా మలేషియా నుంచి అమెరికా వచ్చింది. ఓ ప్రక్క చదువుకుంటూ మరో ప్రక్క బ్రతుకుతెరువు కోసం పార్ట్ టైం జాబ్ చేస్తోంది.

చైతన్య ఎన్నో ఢక్కామొక్కీలు తింటూ, ఇప్పుడు ఇన్ ఫర్మేషన్ మేనేజ్ మెంట్, సిస్టం మేనేజ్ మెంట్ లో మేనేజర్ గా బాధ్యతలను స్వీకరించాడు. జాబ్ ఎలా చేయాలో, ఏమి చేయాలో తెలియకున్నా, ఆ పొజిషన్ రావడానికి విశ్వప్రయత్నాలు చేసాడు తనవైపునించి. ఎప్పుడు ఏ పావుని కదపాలి, ఎవర్ని సంప్రదించాలి, పైరవీలు ఇవన్నీ చేస్తూ మేనేజర్ స్థానాన్ని దక్కించుకున్నాడు.

అదే పొజిషన్ కి చాలా బలమైన అభ్యర్ధి ఉన్నా తన మాటలతో మేజిక్కు చేసి మొత్తానికి ఇంటర్వ్యూ చేసే మధులత తనకి ముందే తెలుసన్న విషయం ఎక్కడ పొక్కనీయకుండా జాగ్రత్తపడ్డాడు.

సరే చైతన్య ఆ మేనేజర్ స్థానం ఎలా దక్కించుకున్నాడు అన్న విషయం అలా పెడితే ...

అపుడే మేరీ ఫైల్ క్యాబిన్ లోకి తీసుకువచ్చింది.

"సార్! మీరు చెప్పినట్టుగా సరిగ్గా ఏడొందలు పదాలతో టు ది పాయింట్ స్కోప్ ఆఫ్ ద టాపిక్ పూర్తిగా కవర్ చేసాను. ఈ ఇన్ ఫర్మేషన్ దేనికి సార్?" అంది మేరీ.

"చూడు మేరీ, నీ జాబ్ మాకు కావలసిన ఇన్ ఫర్మేషన్, డాటా అనాలిసిస్, ఇంటర్ ప్రెటేషన్ ఇవ్వడం వరకే. మిగతా వివరాలు చెప్పడానికి లేదు." అని చైతన్య అనగానే

మేరీ "నో ప్రాబ్లెం సార్" అని అక్కడనుంచి వెళ్ళిపోయింది.

నిజానికి మేరీకి ఉన్న తెలివితేటలకి చైతన్య కుర్చీలో ఉండాల్సిన వ్యక్తి. మేరీకి ఎక్కువ ఇన్ ఫర్మేషన్ ఇవ్వడానికి భయపడతాడు చైతన్య, ఎక్కడ మేరీ తనను సందు దొరికితే క్రాస్ చేస్తుందోనని అమెను లిమిటెడ్ గా కొన్ని పనులకోసం అపాయింట్ చేసుకున్నాడు.

చైతన్య మేరీ ఇచ్చిన డాక్యుమెంట్ పూర్తిగా చదివాడు.

ఆహా! అద్భుతం! సరిగ్గా రేపు సెమినార్ లో ప్రెజెంట్ చేయవలసిన అంశాలు ఇవే. ఎంత చక్కగా విషయాలు అన్ని లాజికల్ గా క్రమంలో పొందుపరచింది. మేరిని ముఖం పై అభినందించకపోయినా మనసులో అనుకున్నాడు చైతన్య.

ఇంకా తనకున్న అనుభవంతో ఒక కేస్ స్టడీ ఉదాహరణ ఇస్తే ఇంకేముంది తనదే ఖచ్చితంగా బెస్ట్ ప్రెసెంటేషన్ అవుతుంది." తన పేరు మారు మోగిపోతుంది అని ఆనందపడ్డాడు చైతన్య..ఊపిరి పీల్చుకుంటూ డాక్యుమెంట్ ప్రింట్ చేసుకుని బయటకు నడిచాడు. డ్రైవ్ చేసుకుంటూ కారు లో ఇంటికి బయలుదేరాడు. ఇంటికి వెళ్ళగానే ఐదేళ్ల బాబీ కి చాక్లెట్ ప్యాకెట్ ఇచ్చాడు.

“డాడీ! రేపు పేరెంట్స్ మీటింగ్ కి నువ్వు వస్తున్నావా?” బాబీ అడిగాడు.

"లేదు బాబీ! నాకు రేపు ఇంపార్టెంట్ సెమినార్ వుంది. శాంతా! నువ్వు రేపు మీటింగ్ కి వెళ్లి మేనేజ్ చెయ్యి. రేపు రోజంతా నేను బిజీ మిమ్మల్ని ఇద్దరిని స్కూల్లో డ్రాప్ చేస్తాను.వచ్చేటప్పుడు నువ్వు బస్సులో వచ్చేయి.” శాంత దానికి సరే అంది.
“హమ్మయ్య! రేపు నా సెమినార్ కి ఏ అడ్డులేదు అనుకుంటూ ఈరోజు పర్వాలేదు అందరిని మేనేజ్ చేయగలిగాను. నా ముసుగును తీసేయవచ్చు.” పడుకోబోతూ అనుకున్నాడు. తరువాత దుప్పటి ముసుగు తన్ని నిద్రలోకి వెళ్ళిపోయాడు.
చైతన్య మరునాడు కోటు, టై, సూటు, బూటు తగిలించుకుని టిప్ టాప్ గా రెడీ అయ్యాడు. అనుకున్నట్లుగా ముందు, బాబీని, శాంతను స్కూలు దగ్గిర దింపేసాడు. తను వెళ్ళాల్సిన హెడ్ ఆఫీస్ కు అనుకున్న సమయంకన్నా పదిహేను నిమిషాలు ముందే చేరుకున్నాడు. తను ప్రెజెంట్ చేయబోయే కంటెంట్ మొత్తం ఒకసారి చూసుకున్నాడు. ఎలా ప్రెజెంట్ చేయాలో ఫ్రేం లో తనను తాను విజ్యువలైజ్ చేసుకున్నాడు.
నెమ్మదిగా సెమినార్ హాల్లోకి వెళ్ళాడు. ఒక్కరొక్కరుగా అందరూ అక్కడికి చేరుకుంటున్నారు. మిగతా బ్రాంచెస్ నుండి వచ్చినవారు ఒకరిని ఒకరు గ్రీట్ చేసుకుంటున్నారు. చైతన్య అందర్నీ నవ్వుతూ పలకరిస్తున్నాడు. ఏ అభ్యర్థి ఎంత స్ట్రాంగ్, ఎంత వీక్ అని తన మెదడులో బేరీజు వేస్తున్నాడు. మొహంలో పైకి ఏ విధమైన భావము కనిపించనీయకుండా జాగ్రత్త పడుతున్నాడు. ఎవరితో ఏం మాట్లాడాలో అంతవరకు మాత్రమే మాట్లాడుతున్నాడు. చైతన్య లో ఉన్న నైజం తన మనసులో ఏమి అనుకుంటున్నది ఎవరికి తెలియనివ్వడు. పైకి ఒక చిరునవ్వు ఒక రకమైన అమాయకత్వం అనే మూసుకుని తగిలించుకుంటాడు. ఏ వ్యక్తి తో ఎలా మెలగాలో, ఏ ఎండకి ఏ గొడుగు పట్టాలో అతనికి వెన్నతో పెట్టిన విద్య. సెమినార్ కి వచ్చిన అభ్యర్థులంతా లైట్ రిఫ్రెష్మెం ట్స్ తీసుకుని వారికి కేటాయించిన కుర్చీలలో ఆసీనులయ్యారు. బోర్డ్ మెంబర్స్ ఒక్కొక్కరి

పేరు పిలుస్తున్నారు. ముందు వరుసలో కూర్చున్న ఇద్దరు బోర్డు మెంబర్స్ క్యాండిడేట్ చెప్పే అంశాలను నోట్ చేసుకుంటూ, వారి బాడీ లాంగ్వేజ్ ని పరిశీలిస్తున్నారు. చైతన్య వంతు వచ్చింది. చైతన్య స్టేజి ఎక్కి అందరి వంకా చిరునవ్వుతో చూసాడు. తను చెప్పే పాయింట్లు లాజికల్ గా స్పష్టంగా వివరించాడు. అందరికీ చైతన్య చెప్పిన విషయాలు నచ్చాయి. చివరిగా చైతన్య చిన్న జోక్ చె ప్పి త న ప్రసంగాన్ని ముగించాడు. చైతన్య చెప్పిన విషయాలు చివరిలో జోకు తో ముగించిన తీరు ఓవరాల్ గా అతని ప్రెజెంటేషన్ తో అందర్నీ బాగా ఆకట్టుకున్నాడు. స్టేజి దిగగానే పలువురు అతన్ని ప్రశంసించారు.

అసలు ఈ సెమినార్ ఆర్గనైజ్ చేయటంలోముఖ్య ఉద్దేశ్యం, క్రొత్త ప్రాజెక్ట్ కి కీలకమైన వ్యక్తులను ఎంపిక చేయడం కోసం. అందరి ప్రసంగాలు ముగిశాయి. చైతన్య అందరిలోనూ టాపర్ గా నిలిచాడు. బోర్డు మెంబర్స్ చైతన్య తో పాటు మరో ఇద్దరి పేర్లు ప్రకటిస్తూ వారిని క్రొత్త ప్రాజెక్టు కోసం నామినేట్ చేస్తున్నట్లు ప్రకటించారు.

చైతన్య ఆనందానికి అంతులేదు. అందరూ అతన్ని కంగ్రాట్యులేట్ చేస్తున్నారు. కొంతమంది “యూ ఆర్ జీనియస్” అని పొగుడుతున్నారు. స్పందనగా చైతన్య ‘అతి వినయము’ అనే ముసుగు తగిలించుకుని తను టూ మాడెస్ట్ అన్న ఇంప్రెషన్ కలిగించే రీతిలో థ్యాంక్స్ చెపుతున్నాడు.
చైతన్య ఇంటికి వెనుతిరుగుతూ కారు లో కూర్చుంటూ ఎదర అద్దంలో తన ముఖం చూసుకున్నాడు. "ఏదో వెలితి నా ముఖంలో, నాకు నేనే నచ్చట్లేదా?"
“అవును, ఎలా నచ్చుతావ్? నువ్వు చేసింది ఏమన్నా బాగుందా?
నిజంగా నీకు నువ్వు జీనియస్ అనుకుంటున్నావా? ఆ మాట నీకు వర్తిస్తుందా?"
"ఏం ఎందుకు కాదు?"
"నీ క్రింద పనిచేసే మేరీ చేత డాక్యుమెంట్ పేరు చెప్పి తన ఐడియా, తెలివితేటల్ని వాడుకోలేదా?"
తన ఇన్నర్ వాయిస్ గట్టిగా నిలదీసి అడుగుతుంటే, సమాధానం లేక ఒక వెర్రినవ్వు నవ్వుకున్నాడు చైతన్య.
ఇంటికి వెళ్ళగానే భార్య శాంత చిరునవ్వుతో మంచినీళ్ళు అందించింది.
"ఎలా జరిగింది శాంతా ఈ రోజు మీటింగ్?"
"బాబీ తెలివితేటల గురించి టీచర్లు మెచ్చుకున్నారు. బాబీకి స్పెషల్ గా కొన్ని సబ్జెక్టులలో కోచింగ్ ఇస్తామన్నారు మెరిట్ స్టూడెంట్ లిస్ట్ లో ఉన్నాడు. నేను సరే అన్నాను"
“చూడు శాంతా! నేను రోజు మొత్తం నా జాబ్ తో ఎంత బిజీనో నీకు తెలుసుగా! సాధ్యమైనంతవరకు ఇలాంటి పనులు నువ్వు చూసుకుంటూ ఉండు.” విషయం విని కనీసం బాబీని మెచ్చుకోవటం కూడా చేయలేదు చైతన్య.
శాంత ఏమీ అనలేక మౌనం వహించింది. “బాబు భవిష్యత్తుకి బంగారు బాటా వేయండం తల్లిదండ్రుల ఇద్దరి బాధ్యత కాదా? అవసరమైనపుడు కొంత సమయం తండ్రిగా తను కూడా కేటాయించాలి “ అన్న విషయాన్ని చైతన్యకు ఎలా వివరించా లో శాంతకు తెలియలేదు.
"ఆ.. అన్నట్లు చెప్పడం మరిచాను. ఇంటినుంచి మీ అమ్మగారు ఫోను చేసారు. ఒకసారి మీరు మాట్లాడండి."
"సర్లే! మెల్లిగా మాట్లాడుతానులే. ముందు నన్ను కాస్త ప్రశాంతంగా డిన్నర్ చేయనియ్యి"
నిద్రపోబోతు, తన తల్లి ఎందుకు ఫోన్ చేసి ఉంటుంది? డబ్బు ఏమైనా అవసరమా? లేక తమ్ముడి చదువు, చెల్లెలి పెళ్ళి విషయం ఇవి మాట్లాడటానికా? ఏది ఏమైనా గాని, జాగ్రత్తగా ఆలోచించి మాట్లాడాలి. ప్రస్తుతం చేతిలో ఉన్న జాబ్, ప్రాజెక్ట్ ఇవి నేను వదిలి వెళ్ళనుగాక వెళ్ళను." అని అనుకుంటూ తల్లికి ఫోను రింగు చేసాడు.
“అమ్మా! ఏమిటి ఇందాక ఫోన్ చేసావుట?”

"ఏమీ లేదురా! నీతో మాట్లాడి చాలా రోజులైంది. ఒకసారి యోగక్షేమాలు కనుక్కుందామని చేసాను."
అసలు విషయం చెప్పటానికి తల్లి శారదమ్మ మొహమాటపడింది. కూతురి పెళ్ళి విషయం గురించి చెప్పాలనుకుంది.
"ఏమున్నాయి అమ్మా! నేను ప్రస్తుతం వర్క్ లో ఊపిరి సలపనంత బిజీగా ఉంటు న్నాను. నేనే నీకు వీకెండ్ ఫోన్ చేయాలనుకున్నాను. నువ్వు నాన్న కులాసా కదా! చెల్లెలు నీరజ, తమ్ముడు శేఖర్ బాగున్నారు కదా! నిద్ర వచ్చేస్తోంది అమ్మా! బాగా అలసి పోయాను. ఇంక పడుకోవాలి."
"సర్లే నాయనా! ఉంటాను మరి."చెప్పాల్సిన విషయం తల్లి చెప్పలేకపోయింది అన్న విషయాన్ని చైతన్య గమనించకపోలేదు.
రాత్రి పడుకోబోతూ బ్రషింగ్ చేసుకుంటూ అద్దంలో తన ముఖం చూసుకున్నాడు. తన ముఖంలో ఏదో తెలియని చికాకు.
"విద్యాబుద్ధులు నేర్పించిన అమ్మ దగ్గిరే నీ అతి తెలివితేటలా?
కనీసం అమ్మ, భార్య దగ్గరైనా మనసు విప్పి ఓపెన్ గా మాట్లాడటం చేతకాదా నీకు?
ఇక్కడ కూడా నీ ముసుగు తీయవా?"
మళ్ళీ ప్రశ్నించింది అంతరాత్మ.
"ఊరుకో!  నా గురించి తప్ప వేరే విషయం ఆలోచించే తీరిక, సమయం నాకు లేవు."
"హు! ఇదే విషయం నువ్వు పుట్టినపుడు నీ తల్లిదండ్రులు నీ గురించి ఇలా అనుకుని ఉంటే నువ్వు ఎలా ఉండేవాడివో మరి?"
"ఓ మైగాడ్! ఏమిటి నాకీ రొద, వ్యధ" నిట్టూరుస్తూ తన ముసుగు తీసివేసి నిద్రాదేవి ఒడిలోకి వెళ్ళిపోయాడు.
ప్రొద్దున్న లేస్తూనే చైతన్య తన పర్సనల్ ఎజెండా ఏమిటో విజ్యువలైజ్ చేసుకున్నాడు.
ఏమిటి! నేను పుట్టింది తెలుగు నేలపైన. కాని ఉద్యోగం చేస్తున్నది అమెరికా గడ్డ పై. నా ఆలోచనలు ఇంగ్లీషులోనే వస్తున్నాయా? తన ఆలోచనకు మనసు లోనే నవ్వుకున్నాడు.
"ఈ రోజు ఫ్రెండ్స్ గెట్ టుగెదర్ పార్టీ. తెలుగు సమాజం ప్రెసిడెంట్ ని మొదటిసారి కలవబోతున్నాను కదా! ఫ్యామిలి తో వెళ్ళాలి. శాంతకి ఈ విషయం చెప్పలేదు కదా!
"శాంతా! ఈ రోజు వర్క్ నుంచి తొందరగా వచ్చేస్తున్నాను. ఇవాళ ఫ్రెండ్ పార్టీకి ఫ్యామిలీతో రమ్మనమని ఇన్వైట్ చేసాడు. వీలైతే నువ్వే పూలబొకే కొనేసి రెడీగా ఉండు బాబీతో. అందరం వెడుతున్నాము."
"సరేనండి నేను, బాబీ సాయంత్రం ఐదు గంటలకల్లా రెడీ అయిపోతాము."
శాంత అనుకూలమైన, అణకువ గల భార్య అనే చెప్పాలి. మధ్య తరగతి కుటుంబం నుంచి రావడం వల్ల సర్దుకుపోయే మనస్తత్వం ఆమెది. భర్తతో గొడవపడటం, మాటకు మాట ఎదురుచెప్పటం ఆమెకు ఇష్టం  ఉండదు. చిన్నతనంలో తన తల్లిదండ్రులు గొడవలు పడటం చూసిన మీదట తన కుటుంబంలో మళ్ళీ చరిత్ర రిపీట్ కాకూడదు అనుకుంది.
చైతన్య, శాంత, బాబి అనుకున్నట్లుగా పార్టీకి తగ్గట్లుగా డ్రెసప్ అయ్యి బయలుదేరారు. ఫ్రెండ్ రాజేష్, అతని భార్య సునీత సాదరంగా ఆహ్వానించారు. చైతన్య భార్య శాంతని పరిచయం చేసాడు వారికి. రాజేష్ చైతన్యను తన ఫ్రెండ్స్ అందరికీ పరిచయం చేసాడు. అపుడే అక్కడికి తెలుగు సమాజం ప్రెసిడెంట్ మనోహర్ వచ్చాడు.
రాజేష్ కి మనోహర్ ను పరిచయం చేసాడు.
"మీరు మాట్లాడుతూ ఉండండిరా, ఇంకా నేను గెస్ట్ లను రిసీవ్ చేసుకోవాలి"అంటూ అక్కడనుండి రాజేష్ వెళ్ళిపోయాడు.
చైతన్య ప్రెసిడెంట్ మనోహర్ ని చూస్తూనే ఈయన పరిచయం నాకు ముందు ముందు బాగా అవసరమవుతుంది అనుకున్నాడు. చైతన్య మనోహర్ తో మాట్లాడుతూ ఆయన ఇష్టాఇష్టాలు తెలుసుకునే ప్రయత్నం చేశాడు.అందుకు తగినట్లుగానే తన సమాధానాలు, అభిరుచులు మౌల్డ్ చేసుకుంటూ ఇలా అన్నాడు.
"మీరు క్రికెట్ చూస్తారా?" అడిగాడు మనోహర్

అవును క్రికెట్ మ్యాచెస్ చూస్తూ ఉంటాను."

అరె మనోహర్ గారు! మీవి నావి అభిప్రాయాలు చాలా బాగా కలుస్తున్నాయి." అన్నాడు చైతన్య.

అపుడే అక్కడికి వచ్చిన బాబీ "డాడీ! నువ్వు క్రికెట్ చూస్తావా? అని ఆశ్చర్యంగా అడిగాడు.

నిజానికి చైతన్యకు క్రికెట్ అంటే అసలు ఇష్టం ఉండదు. టైం వేస్ట్ అంటూ ఇంట్లో అసలు చూడడు.

చైతన్య ఇలా మనోహర్ తో ఫ్రెండ్ షిప్ పెంచుకోవడానికి ముసుగు తగిలించుకుని తన అసలు వ్యక్తిత్వాన్ని కప్పిపుచ్చుకున్నాడు.

మనోహర్ డ్రింక్ చేస్తుంటే, చైతన్య కూడా గ్లాస్ పుచ్చుకుని బలవంతంగా సిప్ చేస్తున్నాడు. అపుడే అటుగా వచ్చిన భార్య శాంత వింతగా చూసినంది భర్తని.

శాంత చూపులు చైతన్యను సూటిగా తాకాయి.

పార్టీ కాగానే తిరిగి కారులో బయలుదేరారు చైతన్య, శాంత. బాబీ కారులోనే నిద్రలోకి జారుకున్నాదు. చైతన్య, శాంతల మధ్య నిశ్శబ్ధమే రాజ్యమేలింది. వారిరువురి మధ్య మాటలే కరువయ్యాయి.

ఇంటికి చేరుకోగానే చైతన్య డ్రస్ మార్చుకుంటూ అనుకున్నాడు, నేను ఈ రోజు నా ముసుగు లో ఎలా ప్రవర్తించాను.

ముఖం మీద నీటిని చిలకరించుకున్నాడు. మళ్ళీ అద్దంలో తన మొహం కనిపించింది, ఈ సారి తన ముఖం చూసుకోవడానికి తనకే రోత పుట్టింది. ఏంటి నా ముఖం కళ తప్పుతోం దా?  అనుకున్నాడు.

" అవును కళావిహీనంగా కాక మరింకెలా ఉంటుంది! ఏమిటి నీలోఅసలు ఎపుడు లేనిది ఈ కొత్త అలవాటు? నిజానికి చైతన్యకు వైన్ వాసన పడలేదు.

నువ్వసలు డ్రింక్ చేయవు కదా!"

"ఏదో ఒకసారి ఫ్రెండ్ షిప్ బలపడటానికి కొన్ని తప్పవులే"

"ఒకరికోసం పూర్తిగా నీ వ్యక్తిత్వాన్నే మార్చుకుంటావా?"

అంతరాత్మ అంతగట్టిగా ప్రశ్నించేసరికి, చైతన్యలో అంతర్మధనం ఉధృతం కాసాగింది..

చైతన్య మనసు గతంలోకి వెళ్ళింది.




****************************************************

పచ్చని పొలాలు, గలగల పారే సెలయేర్లు, పచ్చికబయలు మేసే లేగదూడలు, తల్లిదండ్రుల ప్రేమ, ఆదరణలు. అలాంటి సహజమైన వాతావరణంలో ఏ కల్మషం తెలీకుండా పెరిగాడు.

కాలేజ్ చదువు నిమిత్తం పట్నం వెళ్ళి హాస్టల్ లో ఉన్నాడు. అక్కడ వివిధ వ్యక్తిత్వాలను చూసాడు. స్నేహితుల ప్రోద్బలంతో తను కూడా అమెరికా వెళ్ళాలి అనుకున్నాడు. అమెరికా అంటే నిజంగా భూతల స్వర్గం. తన చదువుకు సార్ధకత చేకూరాలంటే అమెరికా తను కూడా పయనమవ్వాలి. అక్కడ ఉద్యోగం తెచ్చుకుని, డాలర్లలో సంపాదించాలని నిశ్చయించుకు న్నాడు.

అందుకు తగిన విధంగా జి.ఆర్.ఇ మరియు టోఫెల్ పరీక్షలు రాసి మంచి స్కోరు తెచ్చుకున్నాడు చైతన్య. అమెరికా వెళ్ళే నేపధ్యంలో ఇంగ్లీష్ సినిమాలు చూడటం అలవాటు చేసుకున్నాడు. ఇంగ్లీష్ నావెల్స్ తెగ చదివేసాడు పా శ్చాత్య సంస్కృతిని సంప్రదాయాలను వంటబట్టించుకోడానికి. ఎందుకంటే అమెరికా వెడితే తన పరిస్థితి మొక్కపాటి పార్వతీశం గారి నవలలో బారిష్టర్ పార్వతీశం లా కాకూడదని.ఈ ట్రాన్సిషన్ పిరియడ్ లో తనకి తెలీయకుండానే చైతన్యలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. తల్లిదండ్రులను ఒప్పించాడు విదేశం వెళ్ళడానికి. అలా చైతన్య లాస్ ఏంజెల్స్ లో అడుగు పె ట్టి తనను తాను మరిచిపోయాడు. తన భాష, వేషం మార్చుకుంటూ పాశ్చాత్య సంస్కృతిలో ఇమిడిపోవటానికి ప్రయత్నిస్తూ వచ్చాడు. ఉద్యోగం రాగానే మధ్యలో తల్లిదండ్రులను చూడటానికి ఒకసారి వెళ్ళాడు. అదే సమయంలో అనుకోకుండా పెళ్ళి సంబంధం కుదరటం, శాంతతో వివాహం వెంటనే జరిగిపోయాయి. తరువాత శాంత కూడా అమెరికా రావడం, వెంటనే బాబీ పుట్టటం అలా చైతన్య విషయంలో కాలచక్రం గిర్రున తిరిగింది. పోటీ ప్రపంచంలో పైన క్రిందా పడుతూ చైతన్య ఇపుడు ఈ పరిస్థితికి చేరుకున్నాడు.

"ఏ దేశానికి చెందిన నాగరికత, సంస్కృతి, చరిత్ర ఆ దేశానికి ఎంతో గొప్ప మరియు ప్రత్యేకం. ఒక దేశం వదలి మరో దేశానికి పయనమైనపుడు కొంత తొట్రుపాటు సహజమే. మాతృభూమికి, ఆశ్రయమిచ్చిన దేశానికి వారధిగా నిలుస్తూ, సమయం, సందర్భాన్ని బట్టి సంస్కృతి, సంప్రదాయాలను పాటించాలి. అలా అని పూర్తిగా నిన్ను నువ్వే మార్చుకోనక్కరలేదు. నీ సహజత్వాన్ని కోల్పోనవసరం లేదు. ఉద్యోగం కొరకు అక్కడ వాతావరణంలో ఇమిడి పోవటానికి నువ్వు వేసుకునే ముసుగు కొంతవరకు భాషాపరంగా, వృత్తిపరంగానైతే ఫర్వాలేదు. కానీ ఒకరి ప్రతిభను నువ్వు వినియోగించుకుని, నీలోని ఇష్టాలను, సహజత్వాన్ని బయటికి కనిపించనీయకుండా ఎంతకాలం ముసుగు వేసుకుని ఈ జీవనం సాగిస్తావు. నువ్వు వేసుకునే ముసుగు కేవలం ఉద్యోగానికి పరిమితం చేయడంలేదు. నీ స్నేహితులు, సన్నిహితులు,కుటుంబసభ్యుల మధ్య ఆఖరికి సొంత తల్లితండ్రులతోను అదే ముసుగు వేసుకుని ప్రవర్తిస్తున్నావు."

అంతర్వాణి గట్టిగా నొక్కి వక్కాణించింది.

నేను వేసుకునే ముసుగు కి ఈ రోజే అఖరి రోజు కావాలి అనుకుంటూ దుప్పటి ముసుగు తన్ని నిద్రపోయాడు చైతన్య.

ప్రొద్దున్న లేవగానే చైతన్యకు తల దిమ్ముగా అనిపించింది. రాత్రి పార్టీలో జరిగిన విషయాలు కళ్ళముందు తిరిగాయి. అంతర్వాణి మాటలు గుర్తుకు వచ్చాయి. అఫీస్ కి లీవు పెట్టేసాడు. మదనపడుతూ అద్దం ముందు నిలుచున్నాడు. తనలో తను మాట్లాడుకున్నాడు. “అవును నాలో నేను, ఒకసారి నాతో నేను మాట్లాడుకోవాలి. నేను దిగజారకుండా ఉండాలంటే ఈ సమయంలో సెల్ఫ్ టాక్ నాకు చాలా అవసరం. నేను చదివిన పుస్తకాలు జ్ఞానసముపార్జనకు, దేశ, కాలమాన పరిస్థితులను తెలుసుకోవడానికి, భాషను పెంపొందిచుకోవడానికి ఉపయోగపడాలి. అలాగని నా మాతృదేశం, సంస్కృతి, సంప్రదాయాలు, నేను పెరిగిన వాతావరణం ఈ మూలాలు మర్చిపొమ్మని కాదు. నేను ఉన్న దేశంలో నా సహజమైన వ్యక్తిత్వాన్ని నిలుపుకుంటూ నేను చేసే ఉద్యోగంలో ఉన్నతస్థాయికెదగాలి. వేరేవారి టాలెంట్ ను పణంగా పెట్టి, నాలెడ్జ్ వాడుకుని మాత్రం కాదు. యస్ నేను ఈ క్షణం నుంచి నా ముసుగుని పూర్తిగా తొలగించేసుకుంటున్నాను.”

ప్రశాంతంగా మనసులో ఉన్న అసంతృప్తిని విదిల్చేసుకున్నాడు.


కొడుకు బాబీని దగ్గరకు తీసుకుని కబుర్లు చెపుతూ స్కూలులో దింపాడు. తల్లికి ఫోన్ చేసి మనసు విప్పి మాట్లాడాడు. నేను చెల్లాయి పెళ్ళికి తప్పకుండా నెలరోజులు సెలవు పెట్టి ముందే వస్తాను. అమ్మా! మీకు కావలసిన డబ్బు నేను సర్దుతాను. మీరేమి వర్రీ అవకండి అని తల్లికి ధైర్యం చెప్పాడు చైతన్య. భార్య శాంతతో అన్నాడు, "శాంతా! సినిమా చూసి చాలా రోజులైంది. మనం ఇద్దరం సరదాగా ఈ రోజు సినిమాకి వెడదామోయ్" అన్నాడు.

శాంతతో సినిమాకి కారులో బయలుదేరాడు. ఇపుడు చైతన్యకి మనసు చాలా ప్రశాంతంగా ఉంది. ఇన్ని సంవత్సరాల తన కృత్రిమ జీవనవిధానానికి స్వస్తి పలికి తను తానుగా, తల్లికి తనయుడుగా, ఒక భార్యకి భర్తగా, ఒక తనయుడికి తండ్రిగా స్వశక్తిని ప్రదర్శిస్తూ బాధ్యతలు నిర్వర్తించే ఉద్యోగిగా ఈ నాటినుంచి సహజమైన జీవనవిధానాన్ని అవలంబిస్తున్నందుకు అతడి మనస్సు ఆనందంతో ఉప్పొంగిపోతోంది.

ముఖంలో ఆ ఆనందం తాలూకు వెలుగు కిరణాలు ప్రతిఫలిస్తుండగా అతని దృష్టి కారులో ఉన్న అద్దం వైపు మళ్ళింది.అద్దంలో తన ముఖం వెలిగిపోతూ అందంగా కనిపించింది. లోపల్నించి ఏ అంతర్వాణి ఇక మాట్లాడదు, ఎందుకంటే చైతన్య ఇపుడు ఏ ముసుగు వేసుకోలేదుగా మరి.

**జీవితంలో వ్యక్తి తన స్వలాభం కోసం నటిస్తూ ఉంటే సమాజంలో ఎంతవరకు ఇది సమంజసం? మానవసంబంధాలలో ప్రతిఒక్కరు తమసహజత్వాన్ని కోల్పోయి నటిస్తూ ఉంటే ఏమవుతుంది.**

**వ్యక్తి నటించటానికి పరిధి అంటూ ఉందా? దానికి సమాధానమే ఈ ముసుగు కథానిక.**




❖❖❖❖❖




**Telugu Voice of Australia registrations are open…please register today at**

**https://goo.gl/zxKujv**

**Don't miss the opportunity to experience world class artists here in Melbourne!**

❖❖❖❖❖




❖❖❖❖❖

# సంగీత నాదామృతం

-డాక్టర్ పద్మ మల్లెల, సిడ్నీ, ఆస్ట్రేలియా



"బ్రహ్మ గ్రంధి స్థితో నాదః క్రమాదూర్ధ్వ పధే చరన్

నాభి హృత్కంఠ మూర్ధాస్యే ష్వావిర్భవతి స ధ్వనిః"

ఇటువంటి దైవీకమయిన నాదం మన శరీరంలో నాభి యందు ఉద్భవించి ఊర్ధ్వ ముఖంగా సాగి ముందు ఉదహరించిన శృతులతో కలిసి స్వరాలుగా అవతరిస్తుంది. ఇప్పుడు స్వర విభజన గురించి మరికొంత వివరించి తెలుసుకుందాం.

" నానాకంఠ మురస్తాలు జిహ్వా దంతాశ్చ సంస్పృశమ్

షడ్జ స్సంజాయతే యస్మా తస్మా త్షడ్జ ఇతి స్మృతః"

అనగా నాసిక (ముక్కు), కంఠము, ఉరస్సు(నుదురు), తాలువు(నాలుక), జిహ్వా మరియు దంతములు అను (షట్, 6) స్థానముల నుండి ఉద్భవించుట వలన స అనే స్వరము షడ్జం అనబడింది. అంతేకాక తక్కిన 6 స్వరాలు దానినుండే పుట్టును గనుక అది షడ్జం అనబడింది అంటే 'షట్' అనగా 6, 'అజం' అనగా పుట్టినది అని అర్ధం. అదే ఈ క్రింది శ్లోకంలో గమనించ వచ్చు.

" ఏతే స్వరాస్తు జాయంతే షడ్జైతే ఋషబాదయః

తేన షడ్జ ఇతి ప్రోక్తః స్వరోయం స్వర వేదిభిః "

ఇక స్వరం అనే పదానికి అర్థం ఏమిటంటే 'స్వతో రంజయితి ఇతి స్వరః' అనగా ఏ శబ్దమయితే దానంతట అదే రంజకం కలిగిస్తుందో అది స్వరం అనబడుతుంది. ఈ స్వరాలు ఏడు రంగుల వలే 7 స్వరములుగా ఏర్పరచ బడినవి. ఈ 7స్వరాలు ముందు సంచిక లో ప్రస్తావించిన 22 శృతులను (frequencies) అనుసరించి 12 స్వరస్థానాలుగాను,తదుపరి16 స్వరస్థానాలుగా రూపొందించ బడినాయి. దీనికి ఆధారం శుద్ధ, వికృతి స్వరాలు.నియమిత శృతులు(frequencies) గల స్వరాలు శుద్ధ స్వరాలు గాను, వాటికి భిన్నంగా, ఎక్కువ గాని తక్కువ గాని ఉండే శృతులలో ఉన్నస్వరాలను వికృత స్వరాలుగా విభజింప బడ్డాయి. ఈ 16 స్వర స్థానాలు మన భారతీయ సంగీత ప్రత్యేకత. ఈ 16 స్వర స్థానాలను సరిగ్గా అర్థం చేసికొనిన ప్రపంచం లోని ఎటువంటి సంగీతమైన అర్థం చేసుకొని పాడ గల శక్తి వస్తుంది.

ఇక మనం ముచ్చటించుకుంటున్న త్యాగరాజ కీర్తనల పరంగా చూస్తే ఈ సప్తస్వరాలు ఎక్కడ ఉన్నాయో ఆయన తన శోభిల్లు సప్తస్వర కీర్తనలో బాగా విశదీకరించారు. ఈ కీర్తనలోని అనుపల్లవిలో నాదం యొక్క లక్షణం వివరింపబడటం మనం ముందు సంచికలో ముచ్చటించుకొన్నాం. ఇక ఈ కీర్తన చరణం లో

“ధర ఋక్సామాదులో, వర గాయత్రి హృదయమున
సుర భూసుర మానసమున శుభ త్యాగరాజు ని ఎడ”

శోభిల్లు సప్త స్వర. అనగా ఈ ప్రపంచంలో ఋగ్యజు సామ వేదాదులలో, గాయత్రి మంత్రంలో, దేవతల హృదయాలలోమరియు త్యాగరాజ హృదయంలో సప్త స్వరాలు ఎప్పుడు నివసిస్తూ ఉంటాయని త్యాగరాజ కృతం. అటువంటి సప్త స్వర ఆంతర్యం, సంగీతంలోని ఉపయోగాలను ఎల్లలు దాటి అందరూ ఆస్వాదించాలని ఆశిస్తూ ఈ సంచికలో ముగిస్తూ వచ్చే సంచికలో కలుసుకుందాం.

సంగీత విద్వాన్ డా. మంగళంపల్లి బాలమురళికృష్ణ ఆలపించిన  త్యాగరాజుల వారి కీర్తన శోభిల్లు సప్తస్వర లింక్ ద్వారా విని ఆనందించండి. https://www.youtube.com/watch?v=KDqUF9LUqTM






## "అమెరికిచెన్" లో హాహాకారాల కథ

అసలు ఈ "హాహాకారం" అనే మాట ఏకవచనమో, బహు వచనమో నాకు తెలియదు. అంటే, ఎవరైనా ఆ పని కావాలని చెయ్యదల్చుకున్నప్పుడు కానీ, అనాలోచితంగా చేసినప్పుడు కానీ ఒకసారి "హాహా" అనో "హాహాకారం" అనో అనేసి తరువాతి కార్యక్రమానికి వెళ్తారా లేక పొలోమని అదేపనిగా హాహా, హాహా అనుకుంటూ హడావుడి పడతారా అనేది నా ప్రశ్న. ఈ ప్రశ్న ఇప్పుడు ఎందుకు అడగవలసి వచ్చింది అంటే, నిన్న సాయంత్రం ఇండియా నుంచి మూడు వారాలూ, ఆరు వేల డాలర్లూ తగలేసి స్విన్ ఫ్లూని అక్కడే వదిలేసి వెనక్కి వస్తున్న మా క్వీన్ విక్టోరియానీ, క్వీన్ ఎలిజబెత్ నీ ..అనగా మా అమ్మాయినీ, యువరాజు నీ నేను హ్యూస్టన్ విమానాశ్రయం నుంచి ఇంటికి తీసుకు రాగానే ఆవిడ మా అమెరికిచెన్ లో అడుగుపెట్టి చేసిన రాద్ధాంతం అంతా ఇంతా కాదు. ముందుగా మా అమెరికిచెన్ లో వంట వండుకునే స్టవ్ ల అధ్వాన్న పరిస్థితి చూసి ఒక కెవ్వు కేకా, నేను ప్రేమగా చేసిన కూర వాలకం చూసి గావు కేకా, ఇక ఆవాలూ, మెంతులూ ఇతర సకల వాసనలూ వేసే వస్తువులూ, ద్రవ్యాలూ పెట్టుకునే అరల వేపు చూసీ చూడగానే కొంచెం దూషణ సాహిత్యం కూడా జోడించి తారస్థాయిలో వెలిబుచ్చిన కెవ్వు కేకా తో కూడిన తన అభిప్రాయమూ...వీటన్నిటినీ కలిపి "ఆమె హాహాకారం చేసెను" అని వ్రాయాలా, "ఆమె హాహాకారాలు పెట్టెను" అని వ్రాయాలా , ఎందుకైనా మంచిది అసలు ఏమీ రాయకుండా మూసుకుని ఉండుట ఉత్తమ మార్గమా అనేవి నా అనేక సందేహాలు.

దీనికంతటికీ మూలం, ఇండియా నుంచి వెనక్కి తిరిగి వచ్చే రోజు, పాపం, 20 గంటలు విమాన ప్రయాణం చేసి ఆవురావురుమంటూ ఆడ కూతురు ఇంటికి వస్తుంది కదా అని నేను ఎంతో ప్రేమగా ఆ రోజు ఒక స్పెషల్ వంట చేద్దామనిపించింది. ఆలోచించగా, చించగా, సరి కొత్త పద్ధతిలో "సంకర ముక్కల కూర" ఎందుకు చెయ్యకూడదూ అనిపించింది. అంటే తరగగా మిగిలి పోయిన చిన్నా చితకా దుంపలూ, కూరగాయలూ వేసేసి "ముక్కల పులుసు ఎంత బాగా వచ్చిందో" అని ఆడంగులు హడావుడిగా చెయ్యగా లేంది, సరిగ్గా అంత బాగానూ ఈ "సంకర ముక్కల కూర" మనం చెయ్యవచ్చు కదా అనమాట. దీనికి బజార్లో దొరికే "మిక్సడ్ వెజిటబుల్స్" కొనడం అవమానం అనిపించి ముందు ప్రిపరేషన్ గా ఆవిడ ఇండియాలో ఉన్న మూడు వారాలూ నేను బ్రహ్మచారిగా ఉండి రోజు ఏదో ఒక వేపుడు కూర కోసం తరిగిన బంగాళా దుంపలు, వంకాయ ముక్కలు, ఆనప కాయ, దొండకాయ, బెండ కాయ, చేమ దుంపలు వగైరాలు కుక్కర్ లో వేసి ఉడక బెట్టేశాను. సో ఫార్ సో గుడ్ అనుకుని ఫినిషింగ్ టచ్ కోసం ఏమన్నా సరికొత్త ఐడియాలు వస్తాయేమో అని మా అమెరికిచెన్ లో ఉన్న ఒకానొక సొరుగులో ఉన్న అర డజను వంట పుస్తకాలు బయటకు తీశాను. అన్నీ ఒక దాంట్లోంచి మరొకటి కాపీ కొట్టి రాసినవే కానీ, ఒక పుస్తకంలో ఆ వంటావిడ అద్భుతమైన "కట్టె, కొట్టె, తెచ్చె" టైపులో ఒరిజినల్ సూచనలు చేసింది. ఆవిడ లెక్క ప్రకారం అన్ని వంటకాలకీ ముందు మూడే సూత్రాలు . "కూరలు సమముగా తరుగుము" "బాణలి లో కాని మూకుడు లో కానీ వేయించుము" లేదా "కుక్కరులో ఉడకబెట్టుము". ఇక సకల వంటకాలకీ నాలుగో సూత్రం ఒకటే....కాకినాడ ప్రాంతం వంటలకి "పోపు వేయుము", గుంటూరు వేపు వంటలకి "తిరగ మోత వేయుము", అనీ, తెలంగాణా వంటలకి ""ఏక దమ్ మసాలా సామగ్రీ డాలో ఔర్ దూర్ భగావో" అనీ ఆవిడ సలహా. మరొక పేజీలో "పోపు సామాగ్రి" అని హెడ్డింగ్ పెట్టి అందులో ఆవాలు, జీల కర్ర, మెంతులు, ఎండు మిరప కాయలు, కరివేపాకు, వెల్లుల్లి పాయలు, పచ్చి మిరపకాయలు, ధనియాలు, గసగసాలు, దాల్చిన చెక్క, మినప్పప్పు, శనగ పప్పు, మిరియాలు, నా పిండాకూడూ అనుకుంటూ పెద్ద లిస్టు ఇచ్చింది ఆ మహా తల్లి.

"ఓస్, పోపు అంటే ఇంతేనా, ఇవేనా" అనుకుని, మా వంటింటి అలమారాలలో ఉండే ఈ పదార్ధాలలో దొరికినవన్నీ పోగేసి, వినాయక చవితి నాడు పువ్వులు, పత్రితో అష్టాంగ పూజ పూజ చేసినట్టు అవి ఒక్కొక్కటీ మండుతున్న నూనెలో వేసితిని. ఆ సమయంలో వినవచ్చిన ధ్వని, దట్టమైన పొగా మరియు గంధపు వాసనకి ---కిట్టని వాళ్ళు దీన్ని దుర్గంధం అన నోపు-- హీరోషిమా & నాగసాకీ బాంబుల దాడిని తలపోయగా పక్కింటి లావుపాటి హెరాల్డ్ గాడి రుబ్బు రోలు లాంటి మూడో పెళ్ళామూ, పోలీసులు, ఫైర్ ఇంజన్ వాళ్ళు రాక ముందే సదరు పోపుని ఉడికిన సంకర ముక్కలలో కుక్కేసి, మూత పెట్టి నోరు నొక్కేసి ఉప్పు కూడా వేసి కూర పూర్తి చేశాను. నేను ఊహించినట్టుగానే ఇండియా నుంచి ఆడ కూతురు ఆవురావురు మంటూ మా అమెరికిచెన్లో అడుగుపెట్టి " ఏం చేశావ్? ఆకలేస్తోంది." అంటూ నేను ఎంతో స్పెషల్ గా చేసిన ఆ గేవా కలర్ కూరని చూడగానే ఒక కెవ్వు కేక, భయం భయంగానే అర చెంచాడు రుచి చూడగానే మరొక గావు కేక పెట్టి "ఇలాంటి కూరలో ఆ వెధవ చేదు కాకర కాయలు వెయ్యకూడదు" అని గిన్నెతో సహా నిర్దాక్షిణ్యంగా నా ఒరిజినల్ క్రియేషన్ ని గార్బేజ్ లోకి విసిరేసింది మా క్వీన్ విక్టోరియా. అస్సలు నేను కాకర కాయ వెయ్య లేదు బాబోయ్ అని ఎంత మొత్తుకున్నా, ఏ విధమైన చేదు పదార్ధమూ వేయకుండానే ఆ రుచి తెప్పించిన నా ప్రతిభ అడవిని కాచిన వెన్నెల అయిపోయింది.

ఇక తరువాతి ప్రహసనం మా క్వీన్ విక్టోరియా మా అమెరికిచెన్ లో పేంట్రీ..అనగా పైన ఉదాహరించిన పోపు సామానులు పెట్టుకునే అలమార్లు తెరవగానే జరిగింది. అసలేం జరిగిందంటే, పైన ఉదాహరించిన "సంకర ముక్కల కూర" కోసం నేను ఆ పోపు సామగ్రి సేకరణకి ఆ అలమార్లు వెతికినప్పుడు బాల కృష్ణుడి నోటిలో యశోదకి విశ్వమంతా కనపడినట్టు నాకు యావత్ ప్రపంచ దేశాలలోని పోపు సామానులూ, కొన్ని వందల "రంపం పొట్టు" సీసాలు, ఇరవై రకాల ద్రవ్యాలు ఎక్కడా అంగుళం ఖాళీ లేకుండా ఆ ఎనిమది అరలూ నిండిపోయి ఉన్నాయి. అందులో ఆంధ్రా పోపు సామాను వెతకడానికి కుక్కర్ లో రెండు వందల విజిల్స్ టైము సరిపోక, అది కట్టేసి ఈ "రంపం పొట్టు" వెతుకుడు పనిలో పడ్డాను. అన్నట్టు ఈ రోజుల్లో యువతరానికీ, అమెరికా వాళ్ళకే అసలు రంపం పొట్టు అంటే ఏమిటో తెలియదేమో! మా కాకినాడ లో ఉప్పుటేరు లో గోదావరి నుంచి కొట్టుకుని వచ్చిన కలప దుంగలని అక్కడి మిల్లు వాళ్ళు ఒడ్డుకు ఈడ్చి, పెద్ద మెషీన్ రంపాలతో కోసి చెక్క లు గా కోసినప్పుడూ, మా ఇంట్లో మా నాన్న గారి డిజైన్ ప్రకారం కుర్చీలూ, మంచాలూ చెయ్యడానికి ఆ చెక్కలని మళ్ళీ చిన్న రంపాలతోటీ, నగిషీ పెట్టేటప్పుడూ బస్తాల కొద్దీ రాలే పొడిని "రంపం పొట్టు" అంటారు. ఆ రంపం పొట్టు ఆ కలపని బట్టి రంగు కొంచెం మార వచ్చును కానీ, అన్నింటిదీ వాసన ఒకటే. సరిగ్గా మా అమెరికిచెన్ అలమారాలలో ఉన్న ఇరవై పై చిలుకు సీసా, ప్లాస్టిక్ సంచీ, స్టీలు డబ్బా వగైరాలలో ఉన్న రకరకాల పొడులు అన్నీ చూచుటకు రంగు మారినా, వాసన అదే రంపం పొట్టు బాపతే!. ఆయా సీసాల పైనో, లోపల చిన్న చిన్న చీటీల మీదో అదే రకం పొడో స్పష్టంగా రాసిపెట్టుకుంటేనే కానీ ఏది ఏ పొడో ఎవరికైనా ఎలా తెలుస్తుంది? అలా అలవోకగా తెలుసుకునే విద్య మా క్వీన్ విక్టోరియా కి తెలుసునేమో నాకు తెలియదు కానీ నేను ఎన్ని విధాలుగా ....అనగా రంగు, రుచి, వాసన ప్రక్రియల ద్వారా ఏది మెంతి పొడి, కర్వేపాకు పొడి, ధనియాల పొడి, జీల కర్ర పొడి, సాంబారు పొడి, రసం పొడి, చారు పొడి, పులిహోర మసాలా పొడి, వాంగీ బాత్ పొడి, బిసీబెల్లా పొడి, ఇడ్లీ పొడి, పుట్నాల పొడి, ఏలకుల పొడి, లవంగాల పొడి, వల్లకాడు పొడి, వసినపురం పొడో తెలియక అవన్నీ ఒక్కటే అనుకుని బయట పారేసి రెండు అరలు ఖాళీ చేశాను.

ఇక మరో రెండు అరల లో చూద్దును కదా...అందులో మా క్వీన్ ఎలిజబెత్ దివ్య దర్శనం కనపడింది...అంటే మా అమ్మాయి సేకరించిన వంట సామాగ్రి. అన్నట్టు చెప్పడం మర్చిపోయాను , మా అమ్మాయి ఒక అమెరికన్ 'నట్' అనే చెప్పుకోవాలి. అంటే మనకి తెలిసిన పీ నట్, కేష్యూ నట్, వాల్ నట్, ఆల్మండ్ లాంటిది కాదు. ఆ అమెరికాలో పుట్టి పెరిగిన పూర్తి "ఆరోగ్య నట్"..అనగా 'హెల్త్ నట్' అనమాట. కొనే ప్రతీ తిండి వస్తువులోనూ విటమిన్లు ఎంత శాతం, మినరల్స్ అన్నీ ఉన్నాయా లేదా, పొరపాటున షుగర్, కొలెస్ట్రాల్, సోడియం ఉన్నాయా వగైరాలు అన్నీ చూసి, కూడా ఒక బరువులు తూచే చిన్న ఎలెక్ట్రానిక్

యంత్రం పట్టుకెళ్ళి సరి తూచి కానీ ఏమీ కొనదు. పైగా మా పిల్లలందరూ అమెరికాలోనే పుట్టారు కాబట్టి మా అమెరికిచెన్ లో మూడు పిల్ల కిచెన్ లు ఉంటాయి. అంటే మా కిచెన్ లో పొయ్యిలో పిల్లి మూడు సార్లు లేస్తుంది. ఎవరికి ఇష్టమైన వంటలు వాళ్ళే చేసుకుంటారు. ఆ మాటకొస్తే అందరి అమెరికిచెన్ ల లోనూ అంతే సంగతులు కానీ కొందరు పైకి చెప్పుకుంటారు. కొందరు ఆ సంగతి లీక్ అవకుండా దాచుకుంటారు. మా ఇంట్లో అయితే రోజు కాదు కానీ అప్పుడప్పుడు ఒక అమ్మాయి కిచెన్ లో పాస్టా, మేకరోనీ, లజాన్యా, స్పగేటీ, పిజ్జా లాంటి ఇటాలియన్ వంటకాలు చేసుకుంటే, మరొక అమ్మాయి మరో రోజు టాకోలు, ఎంచిలాడా, చిలి కాంక్ కినో లాంటి మెక్సికన్ కానీ, జిగురు తో కూడిన కంగ్ ఫూ, చైనీస్ ఫ్రయిడ్ రైస్, నూడుల్స్ మొదలైన అడ్డమైన పదార్థాలూ ఎలా వండుకుని తింటారో ఆయా దేవుళ్ళకే తెలియాలి. అందుకే మా క్వీన్ ఎలిజబెత్ తాలూకు అరలో ఉన్న వస్తువుల పేర్లు నట్మెగ్, సిన్నమన్ పౌడర్, వైల్డ్ హకల్బరీ ప్రిసర్వ్, గార్లిక్ సాల్ట్, సముద్రం ఉప్పు, సాల్ట్ సబ్స్టిట్యూట్, క్యూబిక్ సాల్ట్, అయోడైజ్డ్ సాల్ట్, నాన్ అయోడైజ్డ్ సాల్ట్, సీజండ్ సాల్ట్, బ్రౌన్ సాల్ట్, కేయాన్ పెప్పర్, ఆరెగాన్ ఆకులు, ఒరిజినల్ ఎస్సెన్స్, డూప్లికేట్ ఎస్సెన్స్, ఇమిటేషన్ ఎస్సెన్స్, బేసిల్ ఆకులు, పప్రికా, ఏపిల్ పై సైడర్, క్వినోవా, వినెగార్, హనీ మస్టర్డ్, కుక్క గొడుగుల క్రీం, కేరియాకీ సాస్, నా పిండాకూడూ ..ఇవి కేవలం కొన్ని మాత్రమే. ఇవేమీ నా నిఘంటువులో లేవు కాబట్టీ, హాయిగా "ముక్కల కూర" చేసుకోడానికి ఈ "జంక్" అంతా ఎందుకూ అని ఈ అరలలో వస్తువులు కూడా బయట పారేశాను. ఇక మిగిలిన కంది పప్పు లాంటివీ, చింత పండు లాంటివీ అన్నీ సద్దితే ఒక అరలో సరిపోయాయి. అదొక్కటీ తప్ప మిగిలిన అర డజను అరలూ ఖాళీ అయిపోయి ఏడుపు మొహం పెట్టాయి. అదిగో..ఆ రోదన మొహం చూసే మా క్వీన్ విక్టోరియా "ఇంట్లో దొంగలు పడ్డారా?" అంటూ మరొక్క సారి హాహాకారాలు చేసింది. మా అమెరికిచెన్ ని అంత గొప్పగా సద్ది పెట్టినందుకు మెచ్చుకుని మేక తోలు కప్పించుకుందామనుకున్న నాకు తీవ్రమైన నిరాశ మిగిలింది. అంతియునే కాక, తన అర చూసుకుని "ఐ విల్ నెవర్ స్టెప్ ఇంటు దిస్ హౌస్ ఎగైన్" అని మా క్వీన్ ఎలిజబెత్ ఎందుకు హడావుడిగా బహుశా విదేశాలకి నిష్క్రమించిందో నాకు అర్థం అవలేదు. ఆ మాట కొస్తే అమెరికాలో ఎవరి వంట ఇంట్లో చూసినా ఎప్పుడూ వాడని, ఉపయోగపడని, అసలు ఆ కిచెన్ లోకి అవి ఎలా వచ్చాయో కూడా తెలియని సామాగ్రి టన్నుల కొద్దీ ఉండి తీరుతుంది అని నా నమ్మకం. అవన్నీ బయట పారేసి ఈ విపత్కర సమయంలో నాకు నైతిక బలాన్ని చేకూర్చమని వారికి నా విన్నపం.

మొత్తానికి మా క్వీన్ విక్టోరియా ఈ హాహాకారాల హడావుడి తర్వాత మా ముందు గదిలో విసిరేసిన నాలుగు భారీ సూట్ కేసులలో ఒకటి చూపించి "అదిగో, అది జాగ్రత్త. సరిగ్గా ఓపెన్ చేసి అన్నీ ఆ ఖాళీ అరల్లో సరిగ్గా సద్దు. నాకు నిద్రొస్తోంది. లక్కీగా ఆ కస్టమ్స్ వెధవ చూడకుండా వదిలేశాడు" అంది. "అంత మంచి వాడిని కూడా వెధవ అంటావేమిటీ?" అంటూ ఆ సూట్ కేస్ కి ఉన్న తాళాలూ, అరంగుళం మందం గా ఉన్న ప్లాస్టిక్ రేపరూ, చుట్టూ నాలుగు సార్లు తిప్పి పీట ముళ్ళు వేసిన తాళ్ళూ గంట సేపు కష్టపడి పెట్టె తెరవ గానే అనాలోచితంగా నేను మొదటి హాహాకారం చేశాను. దానికి కారణభూతమైన ఫోటో ఇందుతో జతపరుస్తున్నాను.

ఆ పెట్టెలో కేవలం యాభై పైగా అన్నీ అర కేజీ పసుపు పొట్లాలే... నా జన్మలో అన్ని పసుపు పొట్లాలు నేను ఎప్పుడూ చూడ లేదు. నా మొదటి హాహాకారం కాస్త సద్దుమణిగాక, ఏమి ఈ పొట్లములు, మా క్వీన్ విక్టోరియా హ్యూస్టన్ లో మొట్టమొదటి "పసుపు మాత్రమే దొరుకు దుకాణం" తెరుచుచున్నదా అని అనుమానంతో ఒక్కొక్క పొట్లాము లక్షణాలని తీవ్రంగా పరిశోధించడం మొదలు పెట్టాను. అప్పుడు తెలిసిన విషయం ఏమిటంటే ప్రతీ పొట్లం మీదా నల్ల సిరాతో "మెంతి పొడి, కర్వేపాకు పొడి, ధనియాల పొడి, జీల కర్ర పొడి, సాంబారు పొడి, రసం పొడి, చారు పొడి, పులిహార మసాలా పొడి, వాంగీ బాత్ పొడి, బిసీబెల్లా పొడి, ఇడ్లీ పొడి, పుట్నాల పొడి, ఏలకుల పొడి, లవంగాల పొడి, వల్లకాడు పొడి, వసినపురం పొడి" వగైరాలు స్పష్టంగా రాసి ఉన్నాయి. అప్పుడు నేను నా హాహాకారాలు కొనసాగిస్తూ, ఆ ఖాళీ అరలు మళ్ళీ నింపుతూ..మరొక పెట్టె తెరిచే

దమ్ముల్లేక మనశ్శాంతి కోసం ఈ “అమెరికట్టు” కథ రాసుకున్నాను. అన్నట్టు ఈ ఎక్స్ పోర్ట్ పేకింగ్ చేసే వాడు తిరుపతిలో స్వామి వారికి పసుపు పొట్లాలు సప్లై చేస్తాడు అని మా బావ మరిది గొప్పగా చెప్పుకోవడం ఒక సారి విన్నాను.

❖❖❖❖❖

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003

❖❖❖❖❖

## పొడుపుకథలు



- అడవిలో పుట్టింది, అడవిలో పెరిగింది,మాఇంటికొచ్చింది మహాలక్ష్మిలాగుంది? **గడప**
- చూపులేని కన్ను సుందరమౌ కన్ను, తోటలేని కన్ను, తోకకన్ను, కన్ను కాని కన్ను కాలకంఠుని కన్ను? **నెమలి**
- కాళ్ళు ఉన్నా పాదాలు లేనిది? **కుర్చీ**

❖❖❖❖❖

# నానాటి బ్రతుకు నాటకము

- శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైద్రాబాద్

ఆరేళ్ళ రోహిత్ కాన్వెంటు ఆటో దిగి పుస్తకాల సంచి కుర్చీలో పడేసి సోఫాలో పడుకుండిపోయాడు. రోహిత్ తల్లి దివ్య వాడికి తినటానికి ప్లేట్లో జంతికలు, యాపిల్ ముక్కలు పెట్టి తెచ్చింది. కాని వాడు పడుకునే వున్నాడు. ఆ పడుకున్న తీరు చూస్తే అలసటతో నిద్ర పోతున్నట్లుగా అనిపించలేదు.

'లేరా, రోహిత్! కాళ్ళు కడుక్కుని డ్రస్ మార్చుకుని రా.'

కాని వాడు కళ్ళకి చేతులు అడ్డం పెట్టుకుని అలాగే పడుకున్నాడు.

'ఏమయిందిరా రోహిత్? లే....... నీరసంగా వుందా?'

కాని వాడు సమాధానం చెప్పలేదు. ఎందుకో ఏడుస్తున్నాడు.

'ఎవరన్నా కొట్టారా?'

'ఊహు.... ''

'టీచర్ తిట్టిందా?'

'ఊహు.......'

''ఒంట్లో బాగాలేదా?'

'ఊహు.....'

'ఆకలిగా ఉందా?'

'ఊహు.....'

'డాడీ ఊరెళ్ళారని బెంగగా వుందా?

'ఊహు.....'

'మరెందుకు ఏడుస్తున్నావు? ఏమిటో చెప్పు, విసిగించక.'

'మరేమోనే.... మరేమోనే....' ఏడుస్తూ చెప్పలేకపోతున్నాడు.

వాడికి మంచినీళ్ళు తాగించి, ఒళ్ళో కూర్చోపెట్టుకుని, కళ్ళు తుడిచి, బుజ్జగించి అడిగింది తల్లి దివ్య. 'ఎందుకురా ఏడుస్తున్నావు?'

వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు.  'మరేమోనే..... నా ఫ్రెండు వికాస్ లేడూ?'

'ఊ..... ? కొట్టాడా నిన్ను?'  వాళ్ళిద్దరూ కొట్టుకోరని తెలుసు.  చాలా స్నేహంగా వుంటారు.  వాడినుంచి సమాధానం రాబట్టడానికి తెలీనట్లు అడిగింది.

'ఇవాళ వికాస్ స్కూలుకి రాలేదు.'

'మరెందుకలా వున్నావు?  వాడు స్కూలుకి రాలేదనా?'

'కాదు...... మరేమోనే...... వాళ్ళ తాతగారు పోయారు.' అంటూ ఏడ్చాడు.  'నాకూ, వికాస్ కి బోలెడు కథలు చెప్పేవారు.' అంటూ మళ్ళీ ఏడ్చాడు.

ఆ పసివాడిని ఎలా ఊరుకోపెట్టాలో అర్థం కాలేదు దివ్యకి.  వికాస్ తల్లి సంధ్య, దివ్య పక్క పక్క వీధుల్లో వుంటారు.  పిల్లల వల్లే వీళ్ళు కూడా స్నేహంగా వుంటారు.  ఇద్దరూ ఒకే ఆటోలో వెడతారు కాన్వెంటుకి.  ఇద్దరు కలిసి ఆడుకుంటారు.  వికాస్ తాతగారు చాలా మంచివారు.  ఆయన వీళ్ళిద్దరికీ ఎన్నో కథలు, మంచి విషయాలు చెబుతూంటారు.  శెలవరోజొస్తే రోహిత్ వికాస్ ఇంట్లోనే వుంటాడు.  ఒక్కోసారి అక్కడే భోంచేస్తాడు.  వికాస్ తాతగారంటే రోహిత్ కి చాలా ఇష్టం.

క్రితం రోజు ఆదివారం ఉదయం ఫోన్ చేసి చెప్పింది సంధ్య మామగారు హార్ట్ అటాక్ వచ్చి పోయినట్లు.  రోహిత్ అప్పటికి ఇంకా నిద్ర లేవలేదు.  అప్పుడు వెళ్ళి చూసొచ్చింది.  తరవాత సోమవారం స్కూలుకి శెలవు.  శెలవురోజు వికాస్ తో ఆడుకుంటానంటే వెళ్ళనివ్వలేదు తల్లి.

మంగళవారం వికాస్ స్కూలుకి రాలేదెందుకో అని వస్తూ అక్కడికెళ్ళొచ్చాడు రోహిత్.  తాతగారు లేరనేసరికి వాడి పసిమనసు తట్టుకోలేకపోయింది.

ఏం పెట్టినా తినడం లేదు.  వికాస్ తాతగార్ని, ఆయన చెప్పిన కథలని, ఆయన ప్రేమగా మాట్లాడిన మాటల్ని తలుచుకు ఏడుస్తున్నాడు రోహిత్.

చిన్న వయసులో మొట్టమొదటిసారి ఎవరి మరణమన్నా చూసినప్పుడు, ఏదీ అర్థం కాని ఆ పసిపిల్లలకి మరణం గురించి తెలిసేలా చెప్పడం చాలా ఇబ్బందికరమైన విషయం.

దివ్య అంది, 'ఊరుకో బాబూ!  ఆయన పెద్దవారయిపోయారు కదా?  అందుకే పోయారు.'

'ఐతే పెద్దవాళ్ళయాక అందరూ పోతారా?  ఐతే మన తాతగారు కూడా పోతారా?'

వాడి మాటలు తప్పుగా తోచి, 'ఛీ, అలా అనకూడదు.  మన తాతగారు బాగానే వుంటారు.  నీ పిచ్చి ప్రశ్నలింక చాలించి, రేపు చెయ్యాల్సిన హోంవర్కు చెయ్యి.  పెద్దయిపోగానే పోరు.  బాగా పెద్దయి, ముసలివారయాక పోతారు.'

'ముందర నేనడిగిన మాటకి జవాబు చెప్పు మమ్మీ. పెద్దవాళ్ళమయాక అందరూ పోతామా? అసలంత పెద్దవాళ్ళమెందుకవాలి? చిన్నగానే వుందాం. అప్పుడైతే ఎవరూ పోరు కదా?'

'అలా ఎలా కుదురుతుంది? అది నీ చేతుల్లో వుందా? పుట్టినప్పుడెలా వున్నావో, ఇప్పుడు నువ్వలాగే వున్నావా? అప్పటికి ఇప్పటికి కొంచెం పెద్దయ్యావు కదా? అలాగే అందరూ కొంచెం పెరిగి పెద్దవుతారు. మనం తెచ్చినప్పుడు జానీ కుక్కపిల్ల ఎంతుంది? చాలా చిన్నగా వుంది. ఇప్పుడు బాగా పెద్దదయింది కదా?'

'ఐతే నేనూ, నువ్వూ, డాడీ, అందరం ముసలివాళ్ళయిపోతామా? ఐతే అందరం ఎప్పుడో పోవల్సిందేనా?'

'అందరం పోవటం లేదు గాని, నన్ను విసిగించక క్రితంసారి నీ బర్త్ డేకి డాడీ నీకు మంచి పెన్ను కొన్నారుగా? అది ఒకసారి తీసుకురా.'

'ఎందుకు?'

'కావాలి.'

'అదింకా ఎక్కడుంది? పాడయిపోయింది.'

'పోనీ అదే పట్రా.'

'లేదు, పడేసా.'

'పోనీ, నువ్వు స్కూల్లో చేరినప్పుడు మంచి ఖరీదయిన బేగ్ కొన్నారుగా? అది పట్రా.'

'అదీ లేదు. పాడయిపోయిందిగా? అందుకే మళ్ళీ ఇంకోటి కొన్నారుగా? ఐనా అవి నీకెందుకు, పాతవన్నీ తెమ్మంటావు?'

'కావాలి. ఆ పెన్ను, బేగు అంటే నాకు చాలా ఇష్టం. అవి మళ్ళీ తమ్ముడు స్కూల్లో చేరాక వాడికిస్తా.'

'తమ్ముడికి కొత్తవి కొను. అవి పాడయిపోయాయని నీకూ తెలుసు. ఐనా నేనడిగిన దానికి సమాధానం చెప్పవేం మమ్మీ?'

'అదే చెబుతున్నా విను. పిచ్చిప్రశ్నలు వెయ్యకు.' ఇంక చెప్పక తప్పేట్లు లేదని రోహిత్ కి చెప్పింది, 'చూడు రోహిత్! పుట్టిన ప్రతి జీవి ఏదో ఓ రోజు మరణించక తప్పదు. అందుకే జీవించినంత కాలం మంచిగా బ్రతకాలి.'

'మంచిగా అంటే?'

'క్రమశిక్షణతో వుండాలి. చెడుపనులు చెయ్యకూడదు. ఉట్టినే కాలం వృధా చెయ్యకూడదు. నువ్వు చెయ్యవలసిన హోం వర్క్ అదీ వెంటనే చేసెయ్యాలి. అందరితో మంచిగా వుండాలి. పెద్దలను గౌరవించాలి. న్యాయంగా ధర్మంగా వుండాలి. అబద్ధాలు ఆడకూడదు. దొంగతనాలు చెయ్యకూడదు. అందర్నీ ప్రేమగా చూడాలి. దైవభక్తి కలిగి వుండాలి.

.... సరేగాని, నీకు కొన్న బేగ్, పెన్ను పాతవైపోయాయని పడేసావు కదా? అలాగే మనుషులు కూడ వయసు పెరుగుతున్న కొద్దీ పెద్దవారైపోతారు. అప్పుడు ముసలితనం వచ్చాక అనారోగ్యాలు అవీ చేస్తాయి. అవి ఎప్పటికీ తగ్గకపోతే దేవుడు వాళ్ళని తీసుకుపోతాడు.'

'వయసు అంటే?'

అంటే, ప్రతియేడూ పుట్టినరోజుకి ఏళ్ళు పెరుగుతూంటాయి కదా? అలా పెరిగి పెరిగి పెద్దవారైపోతారన్న మాట.'

'అలా ఐతే బర్త్ డే చేసుకోకుండా వుంటే పెద్దవాళ్ళం, ముసలివాళ్ళం అవము కదా?'

'బర్త్ డేలు చేసుకోకపోయినా కాలం, రోజులు గడుస్తాయి కదా? గడియారం పాడై తిరగకపోయినంత మాత్రాన కాలచక్రం ఆగిపోదు కదా? నువ్వు బద్ధకంగా పడుకున్నా కాలం గడుస్తూనే వుంటుంది. అందుకే టైము వృధా చెయ్యకూడదు.'

'మరి ఇప్పుడు నీ వయసెంత మమ్మీ?'

'ముప్పైఐదు ఏళ్ళు. ఎందుకలా అడిగావు?'

'ఐతే నువ్వు పెద్దయ్యావా, ముసలయ్యావా?'

'మనిషికి నాలుగు స్టేజిలుంటాయి. పుట్టడం, పెరగడం, పెద్దవడం, గిట్టడం.'

'గిట్టడం అంటే?'

'మరణించడం. ఒరేయ్! ఇవన్నీ ఇప్పుడు చెప్పినా నీకర్థం కావు. నువు వయసుకు మించి ఆలోచిస్తున్నావు. అలా వుండకూడదు. స్కూల్లో ఇచ్చిన హోంవర్కు అదీ చెయ్యి. వికాస్ తాతగారు చెప్పే కథల పుస్తకాలు అనేకం దొరుకుతాయి. అవి చదువుకో. నీకెన్ని కావాలో అన్నీ కొంటా. సరేనా?'

'మరి పోయేటప్పుడు ఇవన్నీ కొనుక్కోవడమెందుకు? తినడమెందుకు?'

'అవన్నీ మనుషులకే కాదు, ప్రతి ప్రాణికి ప్రకృతిధర్మాలుంటాయి. ఆకలేస్తే తిండి తినాలి. నిద్ర వస్తే పడుకోవాలి. నీకేదన్నా కొనుక్కోవాలని కోరిక కలిగినప్పుడు కొనుక్కోవాలి. దాహమేస్తే నీళ్ళు తాగాలి. చెవులకి మంచి సంగీతం, దేవుని స్తోత్రాలు, మంచి మాటలు వినాలి. ముక్కుకి మంచి సువాసనలు పీల్చాలి. నీ ఇష్టాయిష్టాలని నెరవేర్చుకోవాలి. అలా అని అత్యాశకు పోకూడదు. ఆడుకోవాలని అనిపిస్తే నీ స్నేహితులతో ఆడుకోవాలి. ఎప్పుడో పోతామని ప్రకృతిధర్మాన్ని ఆపలేం. స్తబ్ధుగా వుంటే కుదరదు. జీవితం అన్నాక కష్టాలు, సుఖాలు అన్నీ వుంటాయి. బాధలొస్తే క్రుంగిపోయి, సుఖాలొస్తే పొంగిపోవడం కాదు. ఏ సమస్య వచ్చినా, ఎన్ని కష్టాలెదురైనా నిలదొక్కుకుని ధైర్యంగా ముందుకు సాగాలి. అందుకే ఎప్పుడూ దైవధ్యానం చెయ్యాలి. అప్పుడు మనసుకి ఊరట లభిస్తుంది.

పుట్టగానే పాలు తాగుతారు. తొమ్మిది నెలలయాక పాకుతారు. అన్నం ముట్టిస్తారు. పాకడమయాక మెల్లగా నడవడం నేర్చుకుంటారు. మూడేళ్ళొచ్చాక పూర్తిగా నడుస్తారు. అప్పటికి ముద్దుముద్దుగా అన్నీ మాట్లాడతారు. పిల్లలు స్కూల్లో

చేరతారు. ఐదేళ్ళొచ్చాక అక్షరాభ్యాసం, చదవడం మొదలెట్టాలి. పిల్లలు అల్లరి చేస్తారు. బలమైన ఆహారం, అలాగే ప్రొటీన్లున్న ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా వుంటారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువు ఒత్తిడి ఎక్కువగా వుంటుంది. తరువాత కాలేజి చదువు. అప్పుడే నిర్ణయించుకుని డాక్టరు చదువో, ఇంజనీరింగో, ఇంకా అనేక రకాల చదువులున్నాయి. అప్పుడింకా బాగా చదవాలి. మంచి రేంకు వస్తే మంచి ఉద్యోగం తొందరగా వస్తుంది. ఫారిన్ ఛాన్సులు కూడా వస్తాయి. ఇంక ఆ తర్వాత పెళ్ళి. మంచి అమ్మాయిని చూసి పెళ్ళి చేసుకున్నాక జీవితంలో స్థిరపడినట్టు అన్నమాట. అంటే నీకో కుటుంబం ఏర్పడుతుంది. తరవాత నీకూ పిల్లలు పుడతారు. నువ్వెలా పెరిగి పెద్దయావో, ఎంత మంచిగా చదువుకున్నావో, నేను పెంచినట్టే, నువ్వూ పిల్లల్ని పెంచి పెద్దచేసి వాళ్ళకి వివాహాలు చెయ్యాలి. అప్పుడు వాళ్ళకీ పిల్లలుంటారు. ఆ పిల్లలకి నువ్వు తాతయ్యవవుతావు. నీ పిల్లలకి నేను, నాన్న నానమ్మ, తాత అవుతాం. ఇలాగే తరతరాలు ఏర్పడతాయి. తెలిసిందా? దీన్నే జీవితచక్రం అంటారు. ఇంక నన్ను విసిగించక భోంచేసి చదువుకుని పడుకో. పాపం, వికాస్ వాళ్ళ తాతయ్య కోసం ఇంకా బెంగెట్టుకుంటాడు కదా? వాడికి నువ్వే ధైర్యం చెప్పు. వాడు స్కూలుకొచ్చాక ఇద్దరూ కలిసి చక్కగా ఆడుకోండి. బాగా చదువుకోండి.'

'ఎందుకే ఆ పసివాడికి జీవితం గురించి, మరణం గురించి చెప్పడం? వాడికేమన్నా అర్థమయ్యేడుస్తుందా? చదువు గురించి చెప్పు.'

'వాడు పసివాడా? అత్తయ్యా! అసలు వాడేసిన ప్రశ్నలు విన్నారా? ఇంకోళ్ళయితే వీపు మీద ఒక్కటేసేవాళ్ళు. నేను కాబట్టి విపులంగా చెప్పాను. ఎప్పటికైనా తెలియాల్సిన విషయాలే కదా? వాడి వయసుకి తగ్గట్టు ఎంత ఇబ్బంది పడుతూ చెప్పాల్సి వచ్చిందో మీకేం తెలుసు? కాని తప్పదు. వాళ్ళకి కొన్ని విషయాలు తెలియాలి. తలిదండ్రులు, స్కూల్లో టీచర్లు చెప్పాలి. లేకపోతే నేటి సమాజం ఎలావుందో చూస్తున్నారుగా? టి.వి.ల వల్ల, సినిమాల వల్ల వాళ్ళింకా పాడైపోతారు. సరైన అవగాహన వుండదు వాటివల్ల. అందుకే ముందర నించి అన్ని విషయాలు వాళ్ళు పెరుగుతున్న కొద్దీ ఆ వయసుకి తగినట్టుగా చెబుతూ వుండాలి. ప్రతి క్షణం వాళ్ళని కనిపెడుతూ వుండాలి. ఈ బాధ్యత తలిదండ్రులది, గురువులది. బైటికెడితే వాళ్ళ ప్రవర్తన ఎలా మారుతుందో తెలీదు. అందుకే ప్రతిరోజు చదువు గురించి, వాళ్ళు చేసే పనుల గురించి తలిదండ్రులు అడిగి తెలుసుకోవాలి. పిల్లల మనసు సున్నితంగా వుంటుంది. వాళ్లని మందలిస్తే ఇంకా చెడిపోతారు. లేక ఏ అఘాయిత్యాలో చేస్తారు. అందుకే వాళ్ళని మరీ సున్నితంగాను, అతి గారంగాను పెంచకుండా వాళ్ళ మనస్తత్వానికి తగ్గట్టు మనం ప్రవర్తిస్తూ ధైర్యాన్నిస్తూ, సమస్యలొస్తే ఎలా ఎదుర్కోవాలో చెబుతూ, జీవితం గురించి అవగాహన ఏర్పరచాలి. ఈ ప్రశ్నలు పిల్లలందరూ వేసేవే. వీడికి పెద్ద ఆలోచనలన్నీ ఇప్పట్నించే మొదలయ్యాయి. వాడు అడిగిన వాటికి చెప్పకపోతే వాడు నిద్ర పోడు, నన్ను నిద్ర పోనియ్యడు. వీడి బుర్రంతా ఆలోచనల పుట్ట. అందుకే ప్రశ్నలతో నా బుర్ర తింటాడు......ఇదుగో రోహిత్! అన్నం తిందువు గాని రా.' అంటూ అన్నం కలిపి తినిపించింది.

తింటూ తింటూ మధ్యలో వాడేవో ప్రశ్నలు వేస్తుంటే, 'అన్నం తింటూ మధ్యలో మాట్లాడకూడదు. పలమారుతుంది.' అని ఎలాగో మరిపించి అన్నం పెట్టి, కాసేపు పిల్లల కథలు చెప్పి, హోమ్ వర్కు చేయించి పడుకోబెట్టింది.

తన చిన్నతనం గుర్తొచ్చింది. తను ఐదో క్లాసు చదివేటప్పుడు అమ్మగారి ఊరు వెళ్ళింది శలవలకి. అదో పల్లెటూరు. అక్కడన్నీ పెంకుటిళ్ళు వరసగా వుండేవి. ఇరుగు పొరుగు ఇళ్ళవాళ్ళందరూ చాలా సాయంగా, సఖ్యంగా వుండేవారు. ఒకసారి ఉన్నట్టుండి పెద్ద ఏడుపులు వినిపించాయి. ఏమిటా అని చూస్తే పక్కింట్లో సుందరమ్మ గారు

పోయారు.  ఇంట్లో అందరూ చూడటానికి వెళ్ళారు.  వాళ్ళతో తనూ వెళ్ళింది.  సుందరమ్మ గారిని కట్టెల మీద పడుకోబెట్టారు.  అందరూ ఆవిడ మంచితనం గురించి చెప్పుకుంటున్నారు.  ఒకసారి అమ్మమ్మతో వాళ్ళింటికి వెడితే ఎంతో ప్రేమగా మాట్లాడి, బిస్కట్లు, జంతికలు అన్నీ పెట్టింది.  'బాగున్నావే పిల్లా?  నిన్నెవడు చేసుకుంటాడో గాని అదృష్టవంతుడు.' అంటూ బుగ్గలు గిల్లి ముద్దు పెట్టుకుంది.  ఇప్పుడావిడ పోతే, 'అమ్మమ్మా!  సుందరమ్మ మామ్మగారిని ఎందుకలా వీధులో పడుకోబెట్టారు?' అని అడిగింది.

'ఏం లేదమ్మా, ఆవిడ పెద్దావిడ కదా?  దేవుడి దగ్గరకెళిపోయింది.'

'ఐతే ఇప్పుడు నేను చిన్న పిల్లని కదా, నేనూ అలా ఆకాశమంత పెద్దయిపోయి, నేనూ దేవుడి దగ్గరకెళిపోతానా?  ఐతే అంత పెద్దయాక దేముడ్ని చూడచ్చన్న మాట!' అలా అంటూండగా, అమ్మ నా నోరు నొక్కేసి, 'రావద్దంటే నాతో ఎందుకొచ్చావు?' అంటూ కోపంగా బరబరా లాక్కుపోయి, స్నానం చేయించి, తనూ స్నానం చేసి, నన్ను పడుకోబెట్టేసింది.  ఆ తర్వాత ఎదిగిన కొద్దీ మరణమంటే ఏమిటో తెలుసుకుంది.  అందుకే పిల్లలకి తెలియజెప్పడం మంచిదని కొడుకు రోహిత్ కి ఆ వయసులో చెప్పాల్సిన విధంగా చెప్పింది.

ఈ లోగా భళ్ళున శబ్దం వినిపించి వంటింట్లోకి పరుగు తీసింది.  రెండున్నరేళ్ళ రెండో సుపుత్రుడు స్టూలెక్కి అలమారాలో వున్న, రోహిత్ పుట్టినరోజుకని తెప్పించిన కేక్, బిస్కట్లు, చాక్లెట్ల డబ్బా మూత తీసి, గూట్లో కూచుని, అవారగించి, అయిపోగానే డబ్బా విసిరికొట్టాడు.  ఆ డబ్బా పక్కనున్న గ్యాస్ గట్టు మీద పడి, అక్కడ నూనె డబ్బాకి తగిలి, ఆ నూనె అంతా ఒలికిపోయి, వంటిల్లంతా జిడ్డోడుతూ భీభత్సంగా తయారయింది.  ఇహ వాడి తిండి పనయిపోగానే స్టూలు మీద దిగబోతుంటే, ఆ స్టూలు పక్కకి జరిగి దభేల్న కింద పడ్డాడు.  వాడో మొండిఘటం!  ఓ పట్టాన ఏడవడు.  పడితే అందరూ నవ్వుతారని బిక్కమొహం పెట్టుకు కూచున్నాడు బాధ ఓర్చుకుంటూ.  దివ్య వాడిని చూసి జడుసుకుంది.  వాడి నోరంతా బిస్కట్లు, చాక్లెట్లు, కేక్ కలిపిన రంగులతో కలగలిపి, తోకొకటే తక్కువ, హనుమంతుడి మూతిలా తయారయింది.  వాడిని చూసి నవ్వాలో ఏడవాలో తెలియని పరిస్థితి.  ఏం చేసినా వాడికి నామర్దాగా వుండి తెగ బాధ పడిపోతాడు.  వాడు చేసిన తప్పిదానికి బాధ పడి, 'అమ్మా, నాకు ఆకలేసింది.  అందుకే బిస్కట్లు, చాక్లెట్లు, కేక్ తిన్నా.  మరి నూనె అక్కడ ఎందుకు పెట్టావు?  డబ్బా తగిలి హదే పప్పోయింది.' వాడిని ఎక్కడ తిడుతుందో తల్లి అని ముందరే సంజాయిషీ ఇచ్చుకున్నాడు.

దివ్యకి ఓ పట్టాన కోపం రాదు.  రోహిత్ యక్షప్రశ్నలకి సమాధానాలు చెప్పడంలో ఈ రెండో కొడుకు నిద్ర నించి ఎప్పుడు లేచాడో, ఎప్పుడు ఆ బిస్కట్ల అల్మారా గూట్లో దూరాడో గమనించలేదు.

'అత్తయ్యా!  చూడండి వీడల్లరి!  కొంచెం వీడిని గమనించలేక పోయారా?  వీడల్లరి భరించలేకుండా వున్నాను.' అంటూ కిరణ్ మూతి, ముక్కు తుడిచి స్నానం చేయించింది.  ఇంకో ఆర్నెల్లు పోతే వీడిని ఏ ప్లేస్కూల్లోనో వెయ్యాలి.  లేకపోతే వీడిని భరించడం కష్టం.  వీడన్నలాగ వీడు ఇంకెన్ని తిక్కప్రశ్నలు వేసి వేధిస్తాడో అనుకుంటూ,

'పూర్వం ఎలా పెంచారత్తయ్యా ఐదుమంది, పదిమంది పిల్లల్ని?  ఇద్దర్ని చూసేటప్పటికే నా తల ప్రాణం తోక్కొస్తోంది.  ఇదుగో, కొంచెం వీడ్ని చూడండి.  వంటిల్లు శుభ్రం చెయ్యాలి.' అంటూ వాణ్ణి టి.వి. చూస్తున్న అత్తగారి ఒళ్ళో కూలేసింది.

వారం తరవాత వికాస్ స్కూల్ కొచ్చాక వికాస్, రోహిత్ మరింత స్నేహంగా వుండి, ఇద్దరూ కలిసి మరింత బాగా చదవడం మొదలెట్టారు. ఇద్దరూ టెన్త్ లోకొచ్చారు. పరీక్షలకి ప్రిపేరవుతున్నారు. ఈలోగా అనుకోకుండా వికాస్ పిన్ని కూతురు అక్క మాలతి, ఇంటరు చదివే అమ్మాయి టి.వి. ఛానెల్లో జరిగే పాటల ప్రోగ్రాం లో సెలక్టయి, ఇంటికి తండ్రితో స్కూటరు మీద వస్తుండగా వెనకనించి బస్సు వచ్చి గుద్దేసి చనిపోయింది. తండ్రికి తీవ్రగాయాలయాయి.

ఆమె మంచి సింగరు. తల్లితో చెబితే దివ్య చాలా బాధపడింది. బంగారం లాంటి పిల్ల. చాలా బాగా పాడుతుంది. క్రితంసారి టెన్త్ లో ఆమెదే ఫస్ట్ రేంకు. భారతదేశంలో ట్రాఫిక్ రూల్సు సరిగా పాటించరు. ట్రాఫిక్ పోలీసులు సరిగా అమలు పరచరు. అధికార్లు చలాన్లు వసూలు చేసి డబ్బులు వసూలు చేయడంలో మాత్రం రూల్సు పాటించి ప్రజల్ని పీడించుకు తింటారు. రోహిత్, వికాస్ చాలా బాధపడ్డారు. రోహిత్ అనుకున్నాడు. మరణానికి ముసలితనమే రానక్కర్లేదు. ఏ వయసు వారయినా, ఏ కారణాల చేతనైనా మరణానికి అతీతులు కారు. చేతులారా చేసుకునే కర్మలు కొన్ని, విధి చేసే వింత చేష్టలు కొన్ని. తల్లి చెప్పినట్లు ఎన్ని బాధలున్నా జీవించక తప్పదు.

'వస్తా వట్టిదే, పోతా వట్టిదే, ఆశ ఎందుకంట?
చేసిన ధర్మము చెడని పదార్థము, చేరును నీ వెంట.'

చిన్నప్పుడు రేడియోలో విన్నపాట గుర్తొచ్చింది.

రోహిత్ కి కొంచెం వేదాంత ధోరణి తోడై నిర్లిప్తత అలవాటైంది.

అనుకోకుండా ఉద్యోగరీత్యా రోహిత్ తండ్రి కొన్నాళ్ళు అమెరికా వెళ్ళవల్సి వచ్చింది. కూడా దివ్య, కిరణ్ వెళ్ళారు. రోహిత్ వికాస్ ని విడిచి రానన్నాడు. నానమ్మ దగ్గర, కొన్నాళ్ళు అమ్మమ్మ, తాత దగ్గర వుండి చదువు కొనసాగించాడు. కిరణ్ అమెరికాలోనే చదువుతున్నాడు.

తిరిగే కాలచక్రం ఆగదు కనుక ఇరవై ఏళ్ళు గిర్రున తిరిగిపోయాయి. వికాస్, రోహిత్ వివాహాలు చేసుకుని జీవితంలో స్థిరపడ్డారు. పెళ్ళి ముహూర్తాలు ఇద్దరివీ ఒకేరోజు అయినందున ఒకళ్ళ పెళ్ళికి ఒకళ్ళు వెళ్ళలేదు. కిరణ్ అమెరికాలో స్థిరపడ్డాడు. ఇప్పుడందరూ సాఫ్ట్ వేర్ లే కాబట్టి కిరణ్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్. వికాస్ పెద్ద హార్డ్ వేర్ షాప్ పెట్టుకుని తృప్తిగా జీవిస్తున్నాడు. రోహిత్ పేరున్న పెద్ద కార్డియాలజిస్టు.

వికాస్ భార్య సునంద, రోహిత్ భార్య నందిని కాలేజిలో మంచి స్నేహితులు. అందుకని తరవాత తరంలో కూడా ఇరుకుటుంబాల మధ్య స్నేహం మరింత బలపడింది.

రోహిత్ భార్య నందిని చదువుకున్నా, అత్తగారు దివ్యకి చేదోడువాడుగా వుండి ప్రతి పనిలో ఆవిడకి సాయంగా వుంటుంది. ఉదయమే లేచి తయారై, దేవుని పూజ చేసి, అత్త మామలకి, అత్తగారి అత్తగారు రాఘవమ్మకి, భర్తకి కాఫీలందించి, తరవాత టిఫిన్ రెడీ చేసి అందరికీ పెడుతుంది. రెండేళ్ళ క్రితం పుట్టుకొచ్చిన కొడుకు నవీన్ అంటే అందరికీ గారం. వాడితో అందరికీ మంచి కాలక్షేపం. ఒకసారి వంట చేస్తుండగా దివ్యకి గుండెలో నెప్పి వచ్చి పడిపోయింది. రోహిత్ వెంటనే అన్ని పరీక్షలూ చేసి మందులన్నీ దగ్గరుండి వేస్తున్నాడు. విశ్రాంతి తీసుకోమన్నాడు. ఇంక అత్తగార్ని ఏ పనీ చెయ్యనివ్వకుండా వంట కూడా నందినే చేస్తోంది.

మర్నాడు ముక్కోటి ఏకాదశి అని తెల్లవారుజామునే లేచి స్నానం చేసి పూజ చేసింది నందిని. అందరూ కలిసి గుడికి వెడదామనుకుంటుండగా, రాఘవమ్మ ఇంకా లేవలేదని, 'నానమ్మా, లే, తయారవు, గుడికి వెడదాం.' అంటూ రోహిత్ లేపాడు. కాని ఆవిడ ఇంక లేవదని తెలుసుకున్నాడు. నిద్రలోనే ఆవిడ భగవంతుడిని చేరుకుంది.

'ఔను. అమ్మ చెప్పినట్లు ముసలివాళ్ళయితే పోతారని, వయసయిపోయింది, అందుకే అనాయాసంగా ఆవిడా వెళిపోయింది. అదృష్టవంతురాలు.' అనుకున్నాడు రోహిత్. అతనో పెద్ద డాక్టరు. ఇప్పుడతనికి ఏ బాధా లేదు. అందుకే జనన మరణాల గురించి బాగా తెలుసుకున్నాడు.

మొట్టమొదటిసారి అటాప్సీ చేస్తున్నప్పుడు భయపడిపోయాడు. కాళ్ళు చేతులు వణికాయి. నాకీ వైద్యవృత్తి వద్దని గొడవ చేస్తే, ప్రొఫెసర్ గట్టిగా చీవాట్లు పెట్టి, 'వైద్యవృత్తి అంటే ఏమిటనుకున్నావు? చాలా పవిత్రమైనది. వైద్యుడు నారాయడితో సమానం. అందుకే 'వైద్యో నారాయణో హరిః' అంటారు. ఈ వృత్తిలో దయాదాక్షిణ్యాలు పనికిరావు. అలాగని వైద్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ డబ్బు సంపాదించమని కాదు. ఆపరేషన్స్ చేయాల్సి వస్తే భయపడితే, రోగి పరిస్థితేమిటి? నీ దగ్గబంధువులైనా, నీ ఇంట్లోనివారైనా ఆపరేషన్ చేయాల్సి వస్తే, అక్కడ ప్రేమబంధాలన్నీ వదులుకుని నీ వృత్తిధర్మం నిర్వర్తించాలి. భయపడి పారిపోతావా? అటాప్సీ ఎందుకు చేస్తారు? మనిషి శరీరంలోని ప్రతి అవయవం పనిచేసే విధానం తెలుసుకోవాలి కదా? ఇక్కడ సెన్సిటివ్ గా వుంటే కుదరదు. డాక్టరన్నవాడికి మొండితనం కూడా వుండాలి.' అని అందరు విద్యార్థులకి ఇలాగే చెప్పాడు.

ఆరోజు ఇంటికొచ్చాక డల్ గా కూచుంటే విషయం తెలుసుకుని తల్లి దివ్య కూడా ప్రొఫెసర్ చెప్పిన విధంగానే చెప్పింది.

కిరణ్ నానమ్మ పోయిందని వచ్చి, వెంటనే అమెరికా వెళిపోయాడు.

వికాస్ తల్లికి రోహిత్ ఓపెన్ హార్ట్ సర్జరీ చేస్తుండగా, అతని తల్లి దివ్యకి మళ్ళీ హార్ట్ ఎటాక్ వచ్చి ఆస్పత్రికి తీసుకొస్తే, ఆపరేషన్ మధ్యలో ఆపేసే పరిస్థితి లేదు. అతడికి కబురు చెప్పడానికీ వీలుకాని పరిస్థితి. వెంటనే జరగవలసిన వైద్యం అందక దివ్య అనంతలోకాలకి వెళిపోయింది.

తనో పెద్ద కార్డియాలజిస్ట్ అయివుండి తల్లిని కాపాడుకోలేక పోయిన దౌర్భాగ్యస్థితి దాపురించినందుకు బాధ పడ్డాడు. ఆవిడ ముసలిదేం కాదు. కాని సరైన సమయానికి వైద్యం అందలేదు. దివ్య తల్లి, తండ్రి భోరున ఏడ్చారు, ఆ భగవంతుడు మమ్మల్నయినా తిసికెళ్ళలేదే అని. మరణనికి చిన్న, పెద్ద, ముసలి తారతమ్యాలు లేవు. పుట్టుక తెలీదు. మరణం తెలీదు. ఎవరో అన్నట్లు కన్ను తెరిస్తే జననం. కన్ను మూస్తే మరణం. రెప్పపాటు జీవితం. మరణానికి, జీవించటానికి మధ్య సన్నదారం అడ్డు. అది దాటితే పరవాలేదు. అది తెగిపోతే........

'పోయినోళ్ళు అందరో మంచోళ్ళు. ఉన్నోళ్ళు పోయినోళ్ళ తీపి గురుతులు.'

జీవితం అన్నాక కష్టాలు, సుఖాలు అన్నీ కలిసే వుంటాయి. కష్టాలొస్తే క్రుంగిపోయి, సుఖాలొస్తే పొంగిపోవడం కాదు. ధైర్యంగా ముందుకు సాగాలి. అందుకే జీవించినంత కాలం మంచిపనులు చేస్తూ, మంచిగా వుండి జన్మ సార్థకం చేసుతోవాలి. తల్లి చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి. మరణించాక వాళ్ల గురించి మంచిగా చెప్పుకోవాలి. అప్పుడే వాళ్ళ కీర్తి అజరామరంగా నిలుస్తుంది.

రోహిత్ వికాస్ తల్లికి చేసిన ఆపరేషన్ విజయవంతమయింది.

తనని కూడా బాబూ, బాబూ అంటూ ఎంతో ప్రేమగా చూసే రోహిత్ తల్లి పోయినందుకు, అదే సమయానికి తన తల్లికి ఆపరేషన్ జరుగుతున్నందువల్ల ఆవిడకి వైద్యం అందకే పోయిందని ఎంతో కలత చెందాడు వికాస్.

అదే సమయానికి వికాస్ కి కూతురు పుట్టిందని సంతోషించి, ఆ పాపకి రోహిత్ తల్లి దివ్య అని పేరు పెట్టారు.

---

రోహిత్ తన చేతుల మీదుగా ఎన్నో ఆపరేషన్లు చేసాడు. ఎంతోమందికి ప్రాణదానం చేసాడు. తల్లిని బ్రతికించుకోలేక పోయానే అనే బాధ ఒక్కటే వెన్నాడుతుంది.

రోహిత్ కి, వికాస్ కి వయసులు పైబడ్డాయి.

పండితపుత్రుడు పండితుడు కాలేక పోవచ్చేమో కాని, ఖచ్చితంగా, ఎవరు కాదన్నా, హీరో కొడుకు హోరోయే అవుతాడు, డాక్టరు కొడుకు డాక్టరే అవుతాడు.

అందుకే రోహిత్ తన కొడుకు నవీన్ ని తనలాగే మంచి డాక్టర్ గా తీర్చిదిద్దాడు. అతడూ పేరున్న కార్డియాలజిస్ట్. తండ్రీ కొడుకులిద్దరూ కలిసి వైద్యం చేస్తున్నారు. క్షణం తీరిక వుండదు. వికాస్ కూతురు దివ్య మంచి గైనకాలజిస్ట్. దివ్యని రోహిత్ కొడుకు నవీన్ కిచ్చి వివాహం చేసారు. వాళ్ళకి ఇద్దరు అబ్బాయిలు, కవలలు. వాళ్ళ పేర్లు రోహిత్, వికాస్. చెరో మనవడిని దగ్గిర పెట్టుకుని ముద్దు, ముచ్చట్లు చూస్తూ శేషజీవితం సాగిస్తున్నారు వాళ్ళ తాతలైన రోహిత్, వికాస్.

రోహిత్ కి తల్లి చెప్పిన మాటలు గుర్తుకు వస్తూంటాయి. ఆవిడ మరణమే ఎప్పుడూ వేధిస్తూ వుంటుంది.

నానాటి బ్రతుకు నాటకము
పుట్టుటయు నిజము, పోవుటయు నిజము
నట్టనడిమిదీ జీవితము
కట్టకడపటిదీ కైవల్యము.....

ముందుతరం రోహిత్, వికాస్ మంచి స్నేహితులు. తరవాతి తరం వాళ్ళ పిల్లలు రోహిత్, వికాస్ మంచి సోదరులు.

ఆ పిల్లలిద్దరికీ రోహిత్ తన చిన్నప్పుడు వికాస్ తాతగారు చెప్పిన కథలు చెబుతున్నాడు.

'అనగనగా ఒక రాజుగారు. ఆ రాజుగారికి ఏడుగురు కొడుకులు. ఏడుగురూ వేటకెళ్ళి ఏడు చేపలు తెచ్చి ఎండబెట్టారు. ఏడు చేపల్లో ఒక చేప ఎండలేదు.......'

తరతరాల కథని ఈ తరం వాళ్ళకి కూడా అందిస్తున్నాడు తాత రోహిత్.

# ఏకశిలా నంది విగ్రహాలు

వెబ్ సేకరణ విజయ గొల్లపూడి

**శివాలయంలోకి అడుగు పెట్టాగానే శివలింగ సందర్శనతో పాటు శివుని వాహనం నంది ని కూడా తప్పక ముట్టుకుంటారు.నంది రెండు కొమ్ములమధ్య నుండి పరమేశ్వరుని వీక్షిస్తారు.**

హిందూ పురాణాల్లో, సంస్కృతి సంప్రదాయాల్లో నంది లేదా ఎద్దుకు విశేష ప్రాధాన్యత కల్పించారు. శివపార్వతులు నివశించే కైలాస పర్వతానికి నంది ద్వారపాలకుడిగా ఉంటారని హిందూ పురాణాలు చెబుతాయి. ఆ దేవదేవుడి వాహనమైన నందికి కూడా పరమశివుడితో పాటు పూజలు నిర్వహించడం మన హిందూ సంప్రదాయంలో అనాదిగా వస్తున్న ఆచారం. ఆ పరమశివుడు ప్రధాన దైవంగా ఉన్న దేవాలయాల్లో నంది సామాన్యంగా ఉంటాడు. నంది కొమ్ముల నుంచి శివలింగాన్ని సందర్శిస్తే కోరిన కోర్కెలు త్వరగా నెరవేరుతాయని చెబుతారు. ఇదిలా ఉండగా భారత దేశంలో కొన్ని చోట్ల బృహదకారంలోని నంది విగ్రహాలను చూడవచ్చు. అటువంటి విగ్రహాలు ఉన్న కొన్ని పర్యాటక కేంద్రాల వివరాలు మీ కోసం...

బెంగుళూరు పట్టణంలో పెద్ధ ఏకశిలా నందీశ్వరుని విగ్రహం ఉంది.

బసవన గుడి



ఐటీ నగరి బెంగళూరులో బసవన గుడిలో ప్రధాన దైవం నంది కావడం గమనార్హం. ఇక్కడ 15 అడుగుల ఎత్తైన నంది విగ్రహం ఉంది. 20 అండుగుల వెడల్పు కలిగిన ఈ విగ్రహం ఆకర్షణీయంగా ఉంటుంది. ప్రతి ఏడాది ఇక్కడ డిసెంబర్ లో జరిగే వేరుశెనగ పరుష చాలా ఉత్సాహంగా జరుగుతుంది.

లేపాక్షిలో కల నంది ప్రపంచ ప్రసిద్ధి చెందినది.



శ్రీశైలం మల్లికార్జునదేవాలయములో పెద్ద ఏకశిల నంది ఉంది.

తమిళనాడులోని తంజావూరు పట్టణంలో యునెస్కో గుర్తింపుపొందిన బృహదీశ్వర ఆలయంలో అతి పెద్దదైన నంది విగ్రహం ఉంది. దీని ఎత్తు 13 అడుగులు కాగా, వెడల్పు 16 అడుగులు



మైసూరులోని చాముండి బెట్ట పై ప్రఖ్యాత నంది విగ్రహం ఉంది. ఈ విగ్రహం ఎత్తు కూడా 15 అడుగులు కాగా వెడల్పు 24 అడుగులు. క్రీస్తుశకం 1664లో రాజ ఒడయార్ కాలంలో ఈ నంది విగ్రహాన్ని స్థాపించారు.



హొయ్సలేశ్వర, శాంతలేశ్వర దేవాలయ



**విరూపాక్ష దేవాలయం**

యునెస్కో చేత గుర్తింపు పొందిన మరో శైవదేవాలయం హంపిలోని విరూపాక్ష దేవాలయం. విజయ నగర సామ్రాజ్య వైభవానికి ఈ దేవాలయం చిహ్నం. ఇక్కడ మనం పెద్ద నంది విగ్రహాన్ని చూడవచ్చు.



సుమారు 11వ శతాబ్దంలో నిర్మించిన ఈ దేవాలయాల్లో రెండు పెద్ద నంది విగ్రహాలను చూడవచ్చు. గ్రానైట్ రాయితో ఏర్పాటు చేయబడిన ఈ నంది విగ్రహాలు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుంటాయి.

**నంది దేవస్థానం**

మధ్యప్రదేశ్ లోని ఖజురహో దేవాలయాల సముదాయంలో ఈ నంది దేవాలయం ఉంది. శివుడు ప్రధాన దైవంగా పూజించే విశ్వనాథ దేవాలయానికి ఎదురుగానే ఈ ఈ నంది దేవాలయం ఉంటుంది. ఇక్కడ నంది చూడటానికి చాలా ఆకర్షనీయంగా కనిపిస్తుంది.

❖❖❖❖❖

SoftLabs®
Demands Delivered
IT CONSULTING SERVICES COMPANY
TRAINING SERVICES
- SOFTWARE TESTING
- PRE SALES ANALYSIS
- BUSINESS ANALYSIS
- AGILE TRAINING
CONSULTING SERVICES
- CONTRACT MANAGEMENT
- PAYROLL MANAGEMENT
- RESOURCE MANAGEMENT
- STAFFING
CONTACT : SREENI PILLAMARRI P: 0410 756 040 | E :BUSINESS@SOFTLABS.COM.AU | W: WWW.SOFTLABS.COM.AU
SYDNEY | MELBOURNE | CANBERRA | ADELAIDE | BRISBANE | PERTH | TASMANIA

❖❖❖❖❖

| | |
|---|---|
| VINS Taxation Services<br>SREENIVAS KUCHI<br>Registered Tax Agent & Accountant<br>Level 1, Suite 37<br>48-50 George Street<br>Parramatta NSW 2150<br>O: (02) 9893 7877<br>M: 0413 362 797<br>F: (02) 9893 9566<br>Email: kuchi@vinstax.com<br>www.vinstaxation.com.au | TaxNET AUSTRALIA<br>Suit 7 Level 7,Strathfield Plz.<br>11 Boulevarde Pde<br>Strathfield, NSW 2135<br>Gopal K Gatiganti<br>Regd. Tax Agent<br>Ph: 9746 5858 Fax: 9746 5865<br>Mob: 0433 333 585<br>gopal@taxnetaustralia.com.au<br>www.taxnetaustralia.com.au |

❖❖❖❖❖





# ఆచార్య రాయప్రోలువారితో నా పరిచయం

కళాబ్రహ్మ, శిరోమణి
**డా॥ వంశీ రామరాజు**
హైదరాబాదు

యుగకర్త ఆచార్య రాయప్రోలు సుబ్బారావుగారి (మార్చి 13, 1892 - జూన్ 30, 1984) గురించి తెలియని వారుండరు. "ఏ దేశమేగినా ఎందుకాలిడినా - ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనినా పొగడరా నీ తల్లి భూమి భారతిని - నిలుపరా నీ జాతి నిండు గౌరవము" దేశభక్తి ప్రబోధంగల ఈ పద్యం తెలియనివారుండరు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపైన, తెలుగు మహాసభలలో ప్రతివారి నోటా ఈ గీతం ఉచ్చరించడం సర్వసాధారణం. వారిని ప్రత్యక్షంగా ఎంతమంది చూశారో తెలియదుగానీ 1978లో సికింద్రాబాదు వెస్ట్ మారేడ్‌పల్లి లలితా కుటీరంలో వారిని కలుసుకునే అదృష్టం నాకు కలిగింది.

తృణకంకణం, ఆంధ్రావళి, కష్టకమల, రమ్యాలోకం, వనమాల, మిశ్రమంజరి, స్నేహలత, స్వప్న కుమారం, తెలుగు తోట, మధురీదర్శనం రూపనవనీతం ఖండకావ్యాలు; అనుమతి, భజగోవిందం, సౌందర్యలహరి, దూత మత్తేభము, లలిత, మధుకలశము అనువాదలు ఇలా ఎన్నో రాసిన ఒక మహాకవిని దర్శించిడం నా పూర్వజన్మ సుకృతం.

నేను వారిని కలిసే నాటికి వారి వయస్సు 86 సంవత్సరాలు, నాకు 28 సంవత్సరాలు. తెలుగు భావకవిత్వానికి ఆద్యులు, రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రియశిష్యులు, తెలుగు కవితకు కొత్త సొగసులు అద్దిన మధుర కవితో పరిచయం మరపురానిది. నేను మొదట వారింటికి వెళ్ళినప్పుడు పడక కుర్చీలో కూర్చుని వేరుశనగపప్పులు తింటూ ఉండటం, ఏదో ఆలోచనలో ఉండటం గమనించి కొంచెం సేపు నిలబడిపోయాను. మౌనంగా ఆయన పాదాలకు నమస్కరించాను, కుడిచేతితో ఆశీర్వదిస్తూ 'ఎవరూ?' అన్నారు. 'నన్ను వెతుక్కుంటూ వచ్చావే - నేనిప్పుడు ఎవరికీ గుర్తులేను అప్పుడప్పుడూ ఎవరో కవులు వచ్చివెళ్తూంటారు. నవ్వు కవివా?' అని ప్రశ్నించారు. 'నేను కవిని కాను, కవులను, కళాకారులను పల్లకిలో మోసే బోయీని' అన్నాను. 'మంచి చమత్కారివే' అన్నారు. 'నా పేరు వంశీ రామరాజు అనగానే 'రాజువా' అన్నారు. 'కాదు - బ్రాహ్మణుణ్ణి' అన్నాను. 'వంశీ ఇంటి పేరా?' అన్నారు. కాదు అన్నాను, 'మరేమిటి?' అన్నారు. తెన్నేటి లత రాసిని 'మోహన వంశి' నవల చదివి వంశీ అనే పేరు నచ్చడంతో వంశీ ఆర్ట్ థియేటర్స్ అనే సంస్థను స్థాపించి తెలుగు కళామతల్లికి సాంస్కృతిక సాహితీ సేవలందిస్తుంటాను. కళాకారులను సత్కరిస్తుంటాను అన్నాను. 'అందుకోసం వచ్చావా?' అంటూ నా చేతిలో నాలుగు వేరుశనగపప్పులు పెట్టి 'తిను' అన్నారు. అలా ఎన్నో విషయాలు మాట్లాడుకున్న తరువాత అసలు విషయం చెప్పాను. 'ఫిబ్రవరి 19వ తేదీన దేవులపల్లి కృష్ణశాస్త్రిగారికి రవీంద్రభారతిలో సత్కారం చేయాలని నిర్ణయించాము' అని చెప్పాను. 'ఇప్పుడు వాడికెందుకట సత్కారం? ఆరోగ్యం బాగాలేదన్నారు, ఎట్లా వస్తాడు' అన్నారు. 'సతీ సమేతంగా వస్తానని ఒప్పుకున్నారు. కానీ ఒక నిబంధన పెట్టారు' అన్నాను. 'నిబంధనలు కూడా పెడ్తాడా' అన్నారు రాయప్రోలువారు. 'ఏమీలేదు ఆచార్య రాయప్రోలు సుబ్బారావుగారు, నార్ల వెంకటేశ్వరరావు, నాయిని సుబ్బారావు వస్తేనే సన్మానానికి వస్తాను. లేకపోతే రాను' అన్నారు. 'నేను రాను, ఉదయం ఆలస్యంగా

లేస్తాను. నావల్ల కాదు' అన్నారు. నిజానికి ఆయన పరిస్థితి చూస్తే ఆయన్ని ఇబ్బంది పెట్టాలని నాకు అనిపించలేదు. ఏం చెయ్యాలో తోచలేదు. చాలాసేపు ఆయన చెప్పే మాటలు వింటూ కూర్చున్నాను. ఆలోచిస్తూ 'సరే నేను వెళ్ళొస్తాను' అన్నాను. మళ్ళీ ఎప్పుడు వస్తావు' అంటూ నా మొహం వైపు చూశారు. కుర్రాడివి, నా మాటలకు నిరుత్సాహ పడ్డట్టున్నావు. నా పరిస్థితి చూశావు కదా! అంటూ నవ్వుతూ నా చేతులు పట్టుకున్నారు. ఆ నవ్వు నాక్కొంచెం ఊపిరి పోసింది. మళ్ళీ వస్తాను' అని బయటికి వచ్చాను.


ఆ విధంగా జరిగిన పరిచయం అనుబంధంగా మారి 1984 వరకు కొనసాగింది. 1978లో జరిగిన దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి సత్కారానికి ఆయన విచ్చేయడం, వారిని ప్రత్యక్షంగా చూడటం, తెలుగు భాషాభిమానులకు ఒక పండుగలా అనిపించింది. వేదికపై రాయప్రోలు సుబ్బారావు, దేవులపల్లి కృష్ణశాస్త్రిగార్ల ఆలింగనం ప్రేక్షకుల మనసులకు మధురానుభూతి మిగిల్చింది.

1980లో రాయప్రోలువారి సాహిత్య సౌందర్య దర్శనం అనే వ్యాస సంకలనాన్ని ముద్రించాను. 'మా గురుదేవులు-నేను' అనే రాయప్రోలువారి వ్యాసంతో మొదలైన ఆ సంకలనంలో (11-03-1966లో ఆంధ్రప్రభలో ముద్రితమైన) కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి వ్యాసంతో పాటు డా॥ దాశరథి, డా॥ సి. నారాయణరెడ్డి, డా॥ నార్ల వెంకటేశ్వరరావు, డా॥ పల్లా దుర్గయ్య, డా॥ రావూరు, ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం, ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య, ఆచార్య దివాకర్ల వెంకటావధాని, డా॥ జి.వి. సుబ్రహ్మణ్యం, డా॥ కొలకలూరి ఇనాక్ వంటి ప్రముఖుల వ్యాసాలు చోటుచేసుకున్నాయి. ఆ గ్రంథాన్ని చూసి రాయప్రోలు వారెంతగానో ఆనందించారు. తరువాతి కాలంలో వారి కోరికపై 'తృణకంకణం' పునర్ముద్రించడం జరిగింది. ఆచార్య రాయప్రోలు ఎంతగొప్ప కవో అంతటి నిరాడంబరుడు.

ఆ రోజుల్లో ఆయనకు ఆస్థాన కవి పదవి ఇవ్వలేదనీ, దాశరథిగారికిచ్చారనీ ఎంతో మంది అనడం విని ఈ విషయాన్ని రాయప్రోలువారి దృష్టికి తీసుకువెళ్ళాను. దానికి వారు ఆశ్చర్యం ప్రకటిస్తూ 'అలా అనుకుంటున్నారా? అది చాలాతప్పు నాయనా! నేను నడవలేను, కళ్ళు సరిగా కనిపించవు, చెవులు సరిగా వినిపించవు. అలాంటి నేను ఆస్థాన కవి ఏమిటి? యువకులు, ఉత్సాహవంతులు, నాకు అప్పులు దాశరథిగారికిచ్చినందుకు నేను ఎంతగానో సంతోషించాను. మా కాలం అయిపోయింది' అన్నారు. ఆ నాటి కవులకు, ఈ నాటి కవులకు ఎంత తేడానో రాయప్రోలు వారన్న మాటలను బట్టి తెలుసుకోవచ్చు. కలుషితమైన వాతావరణాన్ని చూసి ఆయన చాలా విచారించారు. ప్రముఖ కవులతో నాకెలాంటి వైరం లేదు. కానీ మన వాళ్ళు కావాలని కల్పించడం చూసి 'ఎందుకీ కవులు, ఎవరికోసం ఈ కవిత్వం - దేనికోసం ఈ ఆరాటం అనిపిస్తుంది. మేమూరాశాము, ఆ నాటి పరిస్థితులను బట్టి ఎవరో రాయమంటే రాయలేదు. పేరు కోసం రాయలేదు. డబ్బుకోసం రాయలేదు. దేశం కోసం రాశాము.

ఈ వయసులో నాకు కావలసింది అందరి అభిమానం' అంటూ 'నా చివరి దశలో భగవంతుడు నీతో స్నేహం కల్పించాడు' అని ఆప్యాయంగా ఎన్నో సార్లు కౌగిలించుకున్నారు. ఆయన స్పర్శకు, ఆదరణకూ నోచుకున్న నేనెంతో అదృష్టవంతుడ్ని. వారి అంతిమ సంస్కారానికి కూడా నేను వెళ్ళాను. వారిని ఎలక్ట్రిక్ మార్గం ద్వారా దహనం చేశారు.

వారు-నాకు పరిచయమైన 1978 నుంచి ఇప్పటి వరకు ప్రతి మార్చి 13వ తేదీన వారి పేర సాహితీ వేత్తలకు రాయప్రోలు-వంశీ సాహితీ పురస్కారాన్ని బహూకరిస్తూనే ఉన్నాను. ఇంతకంటె ఒక సాహితీ మూర్తికి కళాసంస్థలు ఏమివ్వగలవు.



# తెలుగు బడి

# TeluguBadi

## తెలుగు బడికి ఆహ్వానం

## Welcome to Telugu Language School.

| We provide: | |
|---|---|
| ➢ Caring teachers<br>➢ Personal attention | ➢ Attractive learning activities<br>➢ Outcomes based teaching |

**A great opportunity for your child to learn Telugu.**

Enrol in your nearest school today for 2019 starting on Sun, 3-Feb-2019.

| Our Schools: | | |
|---|---|---|
| | Strathfield South PS | Eastwood PS |
| | Hambledon PS (Quakers Hill) | Hornsby South PS |
| | Darcy Rd PS (Wentworthville) | Holsworthy PS |


**When:** Every Sunday from 10 am to 12 noon (during school terms)

For details, Visit: www.sydneytelugu.org
Call: 0402 169 963
Email: school@sydneytelugu.org




తెలుగు అసోసియేషన్ సిడ్నీ





# Kameswari



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times in Australian Eastern Standard Time (AEST)

**MARCH 2019**

**Sri Viambi Magha Ba Dasami to Phalguna Ba Dasami**

Su – Suddha Ba – Bahula/Krishna Va – Varjyam
P – Purva U – Uttara R – Raahu Kaalam
Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs) & are applicable in NSW ACT VIC

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | **31**<br>Ba Dasami 8:46<br>Sravanam Full<br>Va 1:37 to 3:26 | **3**<br>Ba Dwadasi 9: 8<br>U.Ashadha 14:26<br>Va 18:59 to 20:48 | **10**<br>Su Thadiya 8:28<br>Revathi 6:46<br>Varjyam Nil | **17**<br>Su Dasami 4:55<br>Punarvasu 7:44<br>Va 15: 2 to 16:30 | **24**<br>Ba Thadiya 3:56<br>Swathi 13: 8<br>Va 18:36 to 20:10 |
| **MON**<br>R - 7:30 to 9:30 | | **4**<br>Ba Triodasi 21:54<br>Sravanam 17:42<br>Va 22:12 to 0: 0 | **11**<br>Su Chavithi 9:35<br>Aswini 8:31<br>Va 4:13 to 5:56<br>Va 18:35 to 20:16 | **18**<br>Su Ekadasi 2:16<br>Su Dwadasi 23: 2<br>Pushyami 5:38<br>Va 17: 7 to 18:33 | **25**<br>Ba Chavithi 2:17<br>Visakha 12:34<br>Va 16:36 to 18:13 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | **Festivals & Holidays**<br>4 – Maha Sivaratri | **5**<br>Ba Chaturdasi Full<br>Dhanista 20:45<br>Varjyam Nil | **12**<br>Su Panchami 10:10<br>Bharani 9:42<br>Va 22: 3 to 23:42 | **19**<br>Su Triodasi 19:39<br>Aslesha 3: 9<br>Va 13:50 to 15:16 | **26**<br>Ba Panchami 1:23<br>Anuradha 12:44<br>Va 18:34 to 20:14 |
| **WED**<br>R - 12:00 to 13:30 | **Sydney**<br>Sun Rise Set<br>1 6:43 19:30<br>8 6:49 19:21<br>15 6:55 19:12<br>22 7:00 19:03<br>29 7:05 18:53 | **6 ●**<br>Ba Chaturdasi 0:34<br>Satabhisham 23:39<br>Va 4:49 to 6:37 | **13**<br>Su Shasti 10:18<br>Kruthika 10:24<br>Varjyam Nil | **20**<br>Su Chaturdasi 16: 8<br>Makha 0:31<br>Pubba 21:43<br>Va 7:35 to 9: 0 | **27**<br>Ba Shasti 1:26<br>Jyesta 13:46<br>Varjyam Nil |
| **THU**<br>R - 13:30 to 15:00 | **Melbourne**<br>Sun Rise Set<br>1 7:05 19:58<br>8 7:12 19:48<br>15 7:19 19:38<br>22 7:25 19:27<br>29 7:32 19:17 | **7 Phalgunam**<br>Ba Amavasya 2:55<br>P.Bhadra Full<br>Va 6:48 to 8:35 | **14**<br>Su Sapthami 9:53<br>Rohini 10:40<br>Va 2:35 to 4:12<br>Va 16:10 to 17:45 | **21 ●**<br>Su Poornima 12:34<br>Uttara 18:59<br>Va 4: 6 to 5:31 | **28**<br>Ba Sapthami 2:17<br>Moola 15:43<br>Va 13:59 to 15:43 |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **1**<br>Ba Dasami 14: 0<br>Moola 8:37<br>Va 6:52 to 8:37<br>Va 19:20 to 21: 7 | **8**<br>Su Padyami 5:10<br>P.Bhadra 2:26<br>Va 12:58 to 14:43 | **15**<br>Su Astami 8:50<br>Mrugasira 10:15<br>Va 18:18 to 19:50 | **22**<br>Ba Padyami 9:17<br>Hasta 16:36<br>Va 2:33 to 3:59<br>Va 23:55 to 1:23 | **29**<br>Ba Sapthami 2:17<br>Moola 15:43<br>Va 13:59 to 15:43 |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **2**<br>Ba Ekadasi 16:28<br>P.Ashadha 11:24<br>Va 20:25 to 22:13 | **9**<br>Su Vidiya 6:59<br>U.Bhadra 4:46<br>Va 17:46 to 19:30 | **16**<br>Su Navami 7:11<br>Arudra 9:14<br>Va 20:29 to 21:59 | **23**<br>Ba Vidiya 6:21<br>Chitra 14:34<br>Va 19:50 to 21:20 | **30**<br>Ba Navami 6:16<br>U.Ashadha 21: 5<br>Va 3: 9 to 4:57 |

**namassivabhyam navayavvanabhyaam parasparaslista vapurdharabhyam ||**
**nagendra kanya vrushakethanabhyam namonamassanka parvateebhyam ||**




AVI

AUSTRALASIAN VAULTING INDUSTRIES

SAFE DEPOSIT BOXES




Largest & Most Secure Vault
In Western Sydney

Affordable (from$22pm) - Complimentary Insurance ($10k free)
Eyelock Biometrics - Unlimited Access - 10 years Experience

VISIT US FOR A TOUR OF THE VAULT

H145, 28 Lexington Dr
BELLA VISTA

02 8326 7907

www.avivaults.com.au


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

WESTMEAD DOCTORS



## GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

## ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

## SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

## ONSITE PATHOLOGY

**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE


MELBOURNE
GRAND
New Apartment Release - Lonsdale Collection
1, 2 & 3 beds from $489,000*
BUY DIRECT from AUSTRALIAN OWNED DEVELOPER
A Special 2019 Release Of Prime Melbourne CBD Apartments
Now Under Construction
ARTIST IMPRESSIONS
Prime Melbourne City Centre Location
Walk to Queen Victoria Market, Flagstaff Gardens, Bourke Street Mall, Southern Cross Station, cafés & trams. Easy access to Melbourne University & RMIT.
Extensive Residents' Facilities: Indoor heated pool, gym, sauna, yoga room, banquet room, theatre, coffee lounge, residents' lounge & dining, outdoor terrace with BBQ, 24/7 concierge & more.
Inspect in Sydney office by appointment:
299 Elizabeth Street, Sydney
1800 445 520
Multilingual staff available, many Indian languages spoken
melbournegrand.com
CENTRAL EQUITY
30 + YEARS SINCE 1987
AWARD WINNING MELBOURNE DEVELOPER
OVER 75 PROJECTS DELIVERED AS PROMISED
*Price as at 28/2/2019, until sold.